

9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?: జగన్‌పై ఆనం ఫైర్


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




వేలం పాటలపై ఈసీ ఏం చేస్తోంది


సంపుటి : 03 సంచిక : 294 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 07-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## తక్కువ సమయమైనా
# ఇష్టపడి చదవాలి

- పిల్లలకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉండాలి
- ప్రపంచంలో అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతున్న పరిస్థితి ఉంది
- భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే అవుతుంది



భామిని: వినూత్న కార్యక్రమాలకు విద్యార్థులు ఎప్పుడూ ముందుండాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లలకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉండాలన్నారు. విద్యార్థులు ఆడుతూపాడుతూ చదువుకోవాలని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా మిగతా.. 2లో

# తొలిదశ పోరు...!

- ★ 5 గ్రామాల్లో దాఖలుకాని నామినేషన్లు
- ★ రెండో దశలో 4,332 సర్పంచి పదవులకు 28,278 మంది నామినేషన్లు




హైదరాబాద్: రాష్ట్రంలో ఈ నెల 11న జరగనున్న తొలి దశ సర్పంచి ఎన్నికల పోరులో సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు మొత్తం 81,020 మంది బరిలో నిలిచారు. 4,236 గ్రామాల్లో తొలిదశ పోలింగ్ జరగనుండగా.. 395 గ్రామాల్లోని సర్పంచి పదవులు ఏకగ్రీవమయ్యాయి. సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు మిగతా.. 2లో

### తొలిదశ పోరు ఇలా...

| | |
|---|---|
| మొత్తం పంచాయతీలు | 4,236 |
| సర్పంచి పదవులు | 4,236 |
| నామినేషన్లు దాఖలు కానివి | 5 |
| ఏకగ్రీవమైన పంచాయతీలు | 395 |
| ఎన్నికలు జరగాల్సినవి | 3,836 |
| సర్పంచి పదవులకు పోటీలో అభ్యర్థులు | 13,127 |
| వార్డు సభ్యుల పదవులు | 37,440 |
| నామినేషన్లు దాఖలు కానివి | 149 |
| ఏకగ్రీవమైన వార్డులు | 9,331 |
| ఎన్నికలు జరగాల్సిన వార్డులు | 27,960 |
| పోటీచేస్తున్న అభ్యర్థులు | 67,893 |



### శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న పెను ప్రమాదం.. డ్యాం దిగువన భారీ గొయ్యి!

- శ్రీశైలం డ్యాం భద్రతకు పొంచి ఉన్న పెను ముప్పు
- డ్యాం దిగువన 45 మీటర్ల లోతైన భారీ గొయ్యి గుర్తింపు
- గాల్లో వేలాడుతున్న డ్యాం అప్రాన్
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిపుణుల కమిటీ సిఫార్సు

## రెండేళ్ల తర్వాత వచ్చేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే

- 'హిల్ట్'ను మేం రద్దు చేస్తాం
- పారిశ్రామికవేత్తలూ.. రేవంత్ భూ కుంభకోణంలో భాగస్వాములవ్వొద్దు
- జీడిమెట్ల పారిశ్రామికవాడలో పర్యటన
- హమాలీలతో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో వివేకానంద తదితరులు



జీడిమెట్ల: పారిశ్రామిక భూములను దోచుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ కుంభకోణానికి తెరలేపారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఇందులో ఎవరూ భాగస్వాములు కావొద్దన్నారు. పారిశ్రామిక వాడల్లోని 9,300 ఎకరాలను మాయం చేసి రూ.5 లక్షల కోట్లను మిగతా.. 2లో

## చంద్రబాబే సేనాధిపతి.. మనమంతా సైనికులం

మిస్‌ఫైర్.. క్రాస్‌ఫైర్.. మన పార్టీలో ఉండవు

పదిహేనేళ్లు కూటమిగానే ముందుకు

తెదేపా ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

తెదేపా శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి లోకేశ్



అమరావతి: పార్వతీపురం, భామిని, సీతంపేట, న్యూస్‌టుడే: మిస్‌ఫైర్, క్రాస్‌ఫైర్, విడాకులు వంటివి మన పార్టీలో ఉండవని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తెదేపాకు వ్యక్తులు శాశ్వతం కాదని, కార్యకర్తలే బలమని పేర్కొన్నారు. రాబోయే పదిహేనేళ్లు పొత్తుతోనే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మిగతా.. 2లో



### ఏపీ ఫైబర్ నెట్ కేసులో కీలక మలుపు.. చంద్రబాబుకు ఊరట.. కానీ..!

- కేసులో ఎలాంటి ఆధారాలు లభించలేదని కోర్టుకు తెలిపిన సీఐడీ, సిట్
- కేసు మూసివేతను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించిన మాజీ చైర్మన్
- పిటిషన్‌ను సోమవారం విచారించనున్న కోర్టు

### గుడ్ న్యూస్ చెప్పిన ఆర్‌బీఐ.. వడ్డీ రేట్లపై మరో 0.25 శాతం కోత



ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది



### ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాజెక్టులు

సీనియర్ బ్యూరోక్రాట్లతో ఇంటర్వ్యూ బోర్డు ఏర్పాటు చేస్తాం

50 మంది సివిల్స్ అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేత

సివిల్స్ అభ్యర్థుల అభిప్రాయాలతో ఈ పథకాన్ని మరింత తీర్చిదిద్దుతా

హైదరాబాద్: రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంతమంది ఎంపికైనా వారికి మిగతా.. 2లో

## చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు
# మాది శాంతి మార్గం

ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్న పుతిన్

- ★ రాజ్‌ఘాట్‌ను సందర్శించిన పుతిన్.. గాంధీజీ సమాధి వద్ద నివాళి
- ★ ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారంపై పుతిన్ కీలక ప్రకటన
- ★ శాంతి ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్న రష్యా
- ★ పశ్చిమ దేశాల ఆంక్షల నడుమ బలపడుతున్న భారత్-రష్యా బంధం



ఢిల్లీ: ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు మిగతా.. 2లో



### రేవంత్ రెడ్డి ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం

దానం నాగేందర్

- ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్త కాదని వ్యాఖ్య
- ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోందని వెల్లడి
- మరో పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న దానం మిగతా.. 2లో

### అనిల్ అంబానీకి ఈడీ మరో షాక్.. రూ.1,120 కోట్ల ఆస్తుల అటాచ్




యస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు

రిలయన్స్ హోమ్, కమర్షియల్ ఫైనాన్స్‌లో నిధుల మళ్లింపుపై ఆరోపణలు

ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం రూ.9,000 కోట్ల ఆస్తులు జప్తు

### పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టులో అప్పీల్



సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాల్ చేసిన నిందితుడు రవికుమార్

లోక్ అదాలత్‌లో రాజీ చిన్న విషయం కాదన్న ధర్మాసనం

## ఏపీ ఫైబర్ నెట్ కేసులో కీలక మలుపు.. చంద్రబాబుకు ఊరట.. కానీ..!

అమరావతి: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు నాయుడుపై నమోదైన ఫైబర్ నెట్ కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లభించలేదని, అందుకే కేసును మూసివేస్తున్నట్లు సిఐడి, సిట్ అధికారులు ఏసీబీ కోర్టుకు నివేదిక సమర్పించారు. అయితే, సిఐడి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి కోర్టును ఆశ్రయించడంతో ఈ వ్యవహారం మలుపు తిరిగింది. 2023లో ఫైబర్ నెట్ టెండర్ల కేటాయింపులో సుమారు రూ.300 కోట్లకు పైగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిఐడి కేసు నమోదు చేసింది. బ్లాక్ లిస్టులో ఉన్న 'టెర్రా సాఫ్ట్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కట్టబెట్టారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో చంద్రబాబును కూడా నిందితుడిగా చేర్చింది. అప్పట్లో ఫైబర్ నెట్ ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ రెడ్డి రాసిన లేఖ ఆధారంగానే సిఐడి ఈ కేసు విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా కొందరిని అరెస్ట్ చేయడంతో పాటు, ఆస్తుల అటాచ్‌మెంట్‌కు కూడా సిద్ధమైంది. అయితే, తాజాగా ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని సిఐడి, సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు. మాజీ ఎండీలు కూడా తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని చెప్పడంతో కేసు మూసివేతకు మార్గం సుగమమైంది. ఈ క్రమంలోనే ఫిర్యాదుదారుడైన గౌతమ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన ఫిర్యాదుతో ప్రారంభమైన కేసును, తనకు కనీస సమాచారం ఇవ్వకుండా, తన వాదనలు వినకుండా ఎలా మూసివేస్తారని ప్రశ్నిస్తూ ఆయన ఏసీబీ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. కోర్టు తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## తొలిదశ పోరు...!

మొదటి పేజి తరువాయి

సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో 8,095 మంది ఉపసంహరించుకున్నారు. నామినేషన్లు దాఖలు కాని గ్రామాలు ఐదు ఉన్నాయి. మిగతా 3,836 గ్రామాల్లోని సర్పంచి పదవులకు 13,127 మంది పోటీపడుతున్నారు. అంటే ఒక్కో సర్పంచి పదవికి 3.42 మంది చొప్పున తుది బరిలో నిలిచారు. 149 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. 9,331 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. వార్డుసభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో 9,626 మంది ఉపసంహరించుకున్నారు. మిగిలిన వార్డులకు సభ్యులుగా పోటీ చేసేందుకు 67,893 మంది తుది బరిలో నిలిచారు. అంటే సగటున ఒక్కో వార్డు సభ్యుడి పదవికి 2.42 మంది చొప్పున పోటీపడుతున్నారు. సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాని 5 గ్రామాల్లో 3 మంచిర్యాల జిల్లాలో ఉండగా... ఆసిఫాబాద్, నిర్మల్‌లో ఒక్కో పంచాయతీ ఉన్నాయి. వార్డుసభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు కాని వార్డులు అత్యధికంగా ఆసిఫాబాద్‌లో 41, మంచిర్యాలలో 34 ఉన్నాయి.

రెండో దశలో 28,278 నామినేషన్లు

ఈ నెల 14న జరగనున్న రెండో దశ ఎన్నికల్లో... 4,332 సర్పంచి పదవులకు 28,278 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలి దశ ఎన్నికల్లో ఒక్కో పంచాయతీకి ఆరుగురు చొప్పున 'నామినేషన్లు వేయగా'... రెండో దశలో సగటున 6.5 మంది పోటీపడుతున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారులు భారీ సంఖ్యలో ఎన్నికల బరిలో నిలిచారు. 38,342 వార్డు స్థానాలకు 93,595 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒక్కో వార్డుకు సగటున 2.44 మంది పోటీ పడుతున్నారు. రెండో విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 6వ తేదీ వరకు గడువుంది. పోలింగు 14న జరగనుంది. అదే రోజు ఫలితాలు వెలువడతాయి.

అత్యధికం ఇక్కడే

రెండో దశలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 282 సర్పంచి పదవులకు 2,116 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేటలో 181 స్థానాలకు 1447.. సిద్దిపేటలో 182 స్థానాలకు 1,367 మంది పోటీపడుతున్నారు. ఈ జిల్లాల్లో సర్పంచి పదవులకు సగటున 7.5 నుంచి 7.9 మంది పోటీపడుతున్నారు. కామారెడ్డి జిల్లాలో 197 పంచాయతీలకు 1,025 మంది పోటీపడుతున్నారు. ఖమ్మంలో 183-1,055.. మహబూబాబాద్ 158-1,118.. మెదక్ 149-1,007.. నాగర్‌కర్నూల్ 151-1,042.. నిజామాబాద్ 196-1,178.. రంగారెడ్డి 178-1,114.. సంగారెడ్డి 243-1,444.. వికారాబాద్ జిల్లాలో 175 స్థానాలకు 1,113 నామినేషన్లు దాఖలయ్యాయి.

మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు శుక్రవారం (5వ తేదీ)తో ముగియనుంది. ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ గురువారం రెండో రోజు కొనసాగింది. 6వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 7, 8 తేదీల్లో ఫిర్యాదుల స్వీకరణ.. 9వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. అదే రోజు అభ్యర్థులను ప్రకటిస్తారు. మూడో దశకు ఈ నెల 17న పోలింగ్ జరగనుంది.

### చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు
## మాది శాంతి మార్గం

మొదటి పేజి తరువాయి

దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు 'ఆరస్ సెనెట్'ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. "వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ పర్యటనలో భాగంగా రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరు దేశాల వాణిజ్యాన్ని కాపాడుకోవడం, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంలో సహకారం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

రాజ్‌ఘాట్‌ను సందర్శించిన పుతిన్.. గాంధీజీ సమాధి వద్ద నివాళి

భారత పర్యటనకు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు శుక్రవారం ఢిల్లీలో ఘన స్వాగతం లభించింది. పర్యటనలో భాగంగా ఆయన రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పుతిన్ వెంట కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఉన్నారు. అనంతరం పుతిన్ అక్కడి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో పుతిన్‌కు సంప్రదాయబద్ధంగా గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ హైదరాబాద్ హౌస్‌లో అధికారిక చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం, ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ చర్చలు ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## చంద్రబాబే సేనాధిపతి.. మనమంతా సైనికులం

మొదటి పేజి తరువాయి



పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో పాలకొండ నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు, పార్టీ నేతలతో గురువారం రాత్రి ఆయన మాట్లాడారు. పరకామణిలో రూ.50 కోట్లు దొంగతనం చేస్తే అది చిన్నదంటున్న జగన్‌ను దేవుడే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. మెగా డీఎస్సీపై వైకాపా వాళ్లు చాలా కేసులు పెట్టినప్పటికీ చిత్తశుద్ధితో 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో సాధించలేని విశాఖ రైల్వేజోన్‌ను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే సాధించిందని గుర్తుచేశారు.

అలక జబ్బుతో నష్టపోతున్నాం

పార్టీలో చిన్నచిన్న సమస్యలున్నా మనలో మనమే చర్చించుకుని పరిష్కరించుకుందామని లోకేశ్ శ్రేణులకు సూచించారు. కలిసికట్టుగా ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. పార్టీలో అలక జబ్బు ఉందని, దానివల్ల మనమే నష్టపోతున్నామని చురకంటించారు. గ్రూపు రాజకీయాలు విడనాడాలని హితవు పలికారు. మనందరికీ చంద్రబాబు సేనాధిపతని.. సైనికులుగా ఆయన వెంట నడవాల్సిన బాధ్యత మనపై ఉందని తేల్చిచెప్పారు. తెదేపా కార్యకర్త కోరుకునేది గౌరవం మాత్రమేనన్నారు. ప్రతి పనికి లోకేశ్, ఎమ్మెల్యేలు ఫోను చేయాలంటే కుదరదని, చట్టబద్ధంగా ఉన్న ఏ పని అయినా కార్యకర్తలు చెబితే అధికారులు చేయాల్సిందేనని సూచించారు. మైటీడీపీ యాప్ ద్వారా క్యాడర్‌కు బాధ్యతలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల తర్వాత వచ్చేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే

మొదటి పేజి తరువాయి

రూ.5 లక్షల కోట్లను దోచుకునేందుకు చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీకి వ్యతిరేకంగా గురువారం హైదరాబాద్ జీడిమెట్ల పారిశ్రామికవాడలోని హమాలీ అడ్డా, ఓ పరిశ్రమను ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌లతో కలిసి కేటీఆర్ సందర్శించారు. ముందుగా హమాలీ అడ్డా వద్ద కార్మికులతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నాడు ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు పారిశ్రామికాభివృద్ధి కోసం జీడిమెట్లలో దాదాపు 1100 ఎకరాలు కేటాయించారు. నేడు పారిశ్రామిక వాడలన్నీ నగరంలో కలిసిపోయాయి. ఇక్కడ ఎకరా మార్కెట్ ధర కనీసం రూ.50 కోట్ల వరకు ఉంది. మొత్తం విలువ దాదాపు రూ.75 వేల కోట్ల వరకు ఉంటుంది. కానీ ప్రభుత్వం ఎకరా రూ.కోటి అని చెబుతోంది. పారిశ్రామిక పాలసీ ఉద్దేశం.. ప్రస్తుతం ఉన్న వాటిని తొలగిస్తే ఐటీ పరిశ్రమలు నెలకొల్పాలి. కాలుష్య కారక పరిశ్రమలుంటే తరలించాలి. గ్రీన్ ఇండస్ట్రీ కింద మార్పులు చేయాలి. కానీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు విలువైన భూములను చౌకగా కట్టబెట్టేందుకు చూస్తోంది. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించండి. పేదలకు ఇళ్లు, ఐటీ పార్కులు, పాఠశాలలు తదితర ప్రజావసరాలకు వినియోగిస్తే సహకరిస్తాం. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇంటినీ నిర్మించలేదు. ఆ ఇళ్లను నిర్మించినా పేదలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప ఇంకేమీ తెలియదు. ఫ్యూచర్ సిటీ పేరుతో అక్కడ దందా చేస్తున్నారు. ఇప్పుడు పరిశ్రమలకు కేటాయించిన స్థలాలపైనా కన్నేశారు. భూ మాయలో పడి కొనుగోలు చేసి మోసపోవద్దు. పారిశ్రామికవేత్తలను మేము హెచ్చరించడంలేదు. అప్రమత్తం చేస్తున్నాం. రాష్ట్రంలో రాబోయేది మా ప్రభుత్వమే. వచ్చాక అవసరమైతే చట్టం చేసి వెనక్కి తీసుకుంటాం. భవిష్యత్తు తరాలు కూడా ప్రస్తుత పాలకులను క్షమించవు. మా పోరాటానికి కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించాలి. నిజ నిర్ధారణ కోసమే పర్యటిస్తున్నాం" అని ఆయన వివరించారు. అనంతరం ఏఎంటీ పవర్ ట్రాన్స్‌మిషన్ పరిశ్రమలో కార్మికులతో కేటీఆర్ చర్చించారు.

గుండె పోటుతో వీడియో జర్నలిస్టు మృతి

కేటీఆర్ పర్యటన దృశ్యాలను చిత్రీకరిస్తుండగా గుండె నొప్పి అంటూ ఇండియాటుడే వీడియో జర్నలిస్టు దామోదర్(56) అక్కడే కుప్పకూలారు. జీడిమెట్ల డీఐ(డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) ధనుంజయ వెంటనే అతన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో తుది శ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ అసుపత్రికి తరలించారు. అక్కడ కేటీఆర్ మృతుని కుటుంబ సభ్యులను కలిసి తన సంతాపం ప్రకటించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## తక్కువ సమయమైనా ఇష్టపడి చదవాలి

మొదటి పేజి తరువాయి

చదువుకోవాలని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. " పిల్లలకు తెలివివేటలు బాగా ఉన్నాయి. తక్కువ సమయమైనా ఇష్టపడి చదివితే బావుంటుంది. ప్రపంచంలో అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతున్న పరిస్థితి ఉంది. భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే అవుతుంది. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది. పిల్లల బలాలు, బలహీనతలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. వారిలో లోపాలుంటే వెంటనే సరిచేయాలి" అని చంద్రబాబు సూచించారు.

భామినిలో సీఎం పర్యటన.. విద్యార్థులతో ముచ్చటించిన చంద్రబాబు

## 45 రోజుల్లో శంకుస్థాపనలు

అమరావతి: విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికి పైగా ఆమోదించే ప్రక్రియ మొదలైందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వాటికి 45 రోజుల్లోగా శంకుస్థాపన జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో 13వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం రూ.20,444 కోట్ల పెట్టుబడులు.. 56,278 మందికి ఉపాధి కల్పించే ప్రతిపాదనలను ఆమోదించింది. అందులో విశాఖ భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న ఆరు కంపెనీల ప్రతిపాదనలూ ఉన్నాయి. సీఎం మాట్లాడుతూ.. 'విశాఖలో 20 రోజుల కిందట నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల విలువైన వాటిని అమలు చేసే దిశగా వెళ్తున్నాం. 45 రోజుల్లో వీలైనన్ని ఎంవోయూలు గ్రౌండింగ్ చేసి, దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయి. దావోస్‌కు వెళ్లేలోపే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలి. పాలసీల కింద ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానం తీసుకొస్తాం. ఇకపై ఎంవోయూలపైనా నేను సమీక్షిస్తా. ఎంవోయూల గ్రౌండింగ్‌పై సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖల మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు సమీక్షించేలా విధానాన్ని రూపొందిస్తాం' అని పేర్కొన్నారు.

క్వాంటమ్ వ్యాలీలో ఆరు టవర్లు

'క్వాంటమ్ వ్యాలీలో నిర్మించే 6 టవర్లలో రెండు టవర్లను క్వాంటమ్ అల్గరిథం అభివృద్ధికి, మరో రెండు టవర్లను కృత్రిమ మేధ అభివృద్ధికి కేటాయించాలి. ఏఐ బేసిక్స్‌ను 7వ తరగతి నుంచే బోధించేందుకు మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి కంపెనీల సాయంతో బృందాన్ని ఏర్పాటు చేయాలి' అని చంద్రబాబు నిర్దేశించారు. పెట్టుబడుల బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు కందుల దుర్గేష్, నారాయణ, టీజీ భరత్, లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, అధికారులు

రూ.500 కోట్లతో సార్వభౌమ నిధి

'ప్రభుత్వ కంపెనీల ద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు రూ.500 కోట్లతో సార్వభౌమ నిధి (సావరిన్ ఫండ్) ఏర్పాటు చేస్తాం. యూఏఈ, దుబాయ్ సహా మరికొన్ని దేశాల్లోని ప్రభుత్వ రంగ సంస్థలు ఫండ్ ద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి. రాష్ట్రంలో పశుసంపద రూ.8 లక్షల కోట్లకు చేరాలన్నదే లక్ష్యం. డ్వాక్రా సంఘాల ద్వారా పశు దాణా తయారు చేయిస్తే వారికి మంచి ఆదాయమార్గం అవుతుంది. పూర్వోదయ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.40 వేల కోట్లతో 9 జిల్లాలను హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తాం' అని సీఎం పేర్కొన్నారు. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించాలని, దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు.

నిశిత పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి లోకేశ్

పెట్టుబడుల ప్రతిపాదనలతో వచ్చిన ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని, అవసరమైన అనుమతులు ఇవ్వడంలో జాప్యం ఉండకూడదని సూచించారు. సమావేశానికి మంత్రులు టీజీ భరత్, నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాజెక్టులు

హైదరాబాద్: రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంతమంది ఎంపికైనా వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ అభ్యర్థుల అభిప్రాయాలతో ఈ పథకాన్ని మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో యూపీఎస్సీ ఇంటర్వ్యూలకు ఎంపికైన 50 మందికి మంత్రి పొన్నం ప్రభాకర్, సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి భట్టి విక్రమార్క చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సివిల్స్ అభ్యర్థులు ఇంటర్వ్యూలను సమర్థంగా ఎదుర్కొనేలా ప్రభుత్వంలోని సీనియర్ బ్యూరోక్రాట్లతో ఇంటర్వ్యూ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆర్థిక ఇబ్బందులతో సివిల్స్‌కు ఎంపిక కాలేకపోతున్న రాష్ట్ర యువతకు సింగరేణి ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థిక సహాయంతోపాటు దిల్లీలో వసతి సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. గతేడాది 20 మంది ఇంటర్వ్యూలకు వెళ్లగా వారిలో ఏడుగురు సివిల్స్‌కు ఎంపికయ్యారన్నారు. గతేడాది 140 మంది మెయిన్స్‌కు ఎంపిక కాగా ఈ ఏడాది 202 మంది ఉన్నారని, 50 మంది ఇంటర్వ్యూలకు వెళ్లనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు గౌతం పొట్రు, ఈడీ వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాజెక్టులు: డిప్యూటీ సీఎం

సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా తొలిసారిగా ఇతర రాష్ట్రాల్లోనూ విద్యుత్తు, గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థతో కలిసి రాజస్థాన్ రాజ్య విద్యుత్తు ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ 2300 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు ఇటీవల రాజస్థాన్ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆ రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి హీరాలాల్‌నగర్ గురువారం ప్రజాభవన్‌లో భట్టిని కలిశారు. ఒప్పందంలో భాగంగా 1500 మెగావాట్ల సోలార్, 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల విద్యుత్తు అవసరాలకు ఈ కొత్త ప్రాజెక్టులు ఉపయోగపడుతాయని హీరాలాల్ తెలిపారు.

## పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడం చిన్న విషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితుడు రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై ధర్మాసనం నిన్న విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, సతీష్‌కు సంబంధించిన కేసు లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. "సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో తప్పేముంది? అది కేవలం ప్రాథమిక అభిప్రాయం మాత్రమే" అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఆలయాల ప్రయోజనాలను కాపాడటంలో కోర్టులే మొదటి సంరక్షకులుగా వ్యవహరిస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. పరకామణి చోరీ వంటి తీవ్రమైన కేసులో రాజీ కుదుర్చుకోవడాన్ని తేలికగా తీసుకోలేమని అభిప్రాయపడింది. అనంతరం, రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై తదుపరి విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

### రేవంత్ రెడ్డి ఆదేశిస్తే
## రాజీనామాకు సిద్ధం.. దానం నాగేందర్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ప్రకటన చేశారు. పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై సమాధానం ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మరింత గడువు కోరిన కొన్ని రోజులకే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. తాను ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికల బరిలో నిలిచానని గుర్తుచేశారు. ఎమ్మెల్యేల అనర్హత కేసుపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగాలని దానం నాగేందర్ ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అభిప్రాయపడ్డారు.

### అనిల్ అంబానీకి ఈడీ మరో షాక్..
## రూ.1,120 కోట్ల ఆస్తుల అటాచ్

ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. యస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ, ఈరోజు రిలయన్స్ గ్రూప్‌కు చెందిన రూ.1,120 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ లలో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ జప్తు చేసిన ఆస్తులలో స్థిరాస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, అన్‌కోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ తాజా అటాచ్‌మెంట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.9,000 కోట్లకు చేరింది. అక్టోబర్ నుంచి ఇప్పటివరకు రూ.7,800 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ సహా పలు గ్రూప్ కంపెనీలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ముంబై, ఢిల్లీ, పుణె, చెన్నై వంటి నగరాల్లోని నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఇందులో ఉన్నాయి. ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్, ఆర్‌సీఎఫ్ఎల్ కంపెనీలు సేకరించిన ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. 2017-19 మధ్య యస్ బ్యాంక్ ఈ రెండు సంస్థలలో వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. అయితే, సెబీ నిబంధనలకు విరుద్ధంగా, తిరిగి ఈ నిధులను అంబానీ గ్రూప్ కంపెనీలకే మళ్లించి పాత అప్పులు తీర్చేందుకు (ఎవర్‌గ్రీనింగ్) వాడారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ తాజా పరిణామాలపై అనిల్ అంబానీ గ్రూప్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

### గుడ్ న్యూస్ చెప్పిన ఆర్‌బీఐ..
## వడ్డీ రేట్లపై మరో 0.25 శాతం కోత

ముంబయి: ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధి రేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలో కీలక అంశాలివే..

జీఎస్‌టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి.

### శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న పెను ప్రమాదం..
## డ్యాం దిగువన భారీ గొయ్యి!

శ్రీశైలం : కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం డ్యాం భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని నిపుణుల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డ్యాం దిగువన ప్లంజ్‌పూల్‌లో భారీ గొయ్యి ఏర్పడటంతో ఆనకట్ట భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హెచ్చరించింది. ఈ ఏడాది జూన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ, తాజాగా నిర్వహించిన అండర్ వాటర్ పరిశీలన అనంతరం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ వేగానికి ప్లంజ్‌పూల్‌లో 35 నుంచి 45 మీటర్ల లోతైన గొయ్యి ఏర్పడినట్లు కమిటీ గుర్తించింది. డ్యాం అప్రాన్ (కాంక్రీట్ పునాది) ముగిసిన 15 మీటర్ల తర్వాత మొదలైన ఈ గొయ్యి, సుమారు 150 మీటర్ల వరకు విస్తరించింది. దీనివల్ల డ్యాం అప్రాన్‌కు తీవ్ర ముప్పు వాటిల్లింది. అప్రాన్ కింద 4 మీటర్ల లోతైన రంధ్రం ఏర్పడి, అది డ్యాం వైపు 14-15 మీటర్ల వరకు విస్తరించింది. దీంతో అప్రాన్‌లోని సగభాగం ఎలాంటి ఆధారం లేకుండా గాల్లో వేలాడుతున్నట్లు నిపుణులు తేల్చిచెప్పారు. డ్యాం పునాదుల కంటే ఎక్కువ లోతులో ఈ గొయ్యి ఉండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. 2018లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ అధ్యయనంలో గొయ్యి లోతు 32 మీటర్లు ఉండగా, ఇప్పుడు అది 45 మీటర్లకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అప్రాన్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన 62 స్టీల్ సిలిండర్లలో చాలావరకు దెబ్బతిన్నాయని, ఐదు సిలిండర్లు ఇప్పటికే వరదల్లో కొట్టుకుపోయాయని నివేదికలో పేర్కొన్నారు. విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్‌షోర్ డైవింగ్ సంస్థ సహకారంతో జరిగిన ఈ అధ్యయనం తర్వాత, డ్యాంకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిపుణుల కమిటీ గట్టిగా సిఫార్సు చేసింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## వ్యక్తులు కాదు, పార్టీయే శాశ్వతం: నారా లోకేశ్

అమరావతి: తెలుగుదేశం పార్టీలో వ్యక్తులు శాశ్వతం కాదని, పార్టీయే శాశ్వతమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాయకులు పార్టీని వీడినా, కార్యకర్తలే అండగా నిలిచి చారిత్రక విజయాన్ని అందించారని కొనియాడారు. పాలకొండ నియోజకవర్గంలోని భామినిలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం ఏర్పడటం వెనుక దశాబ్దాలుగా పసుపు జెండాను వీడని కార్యకర్తల కష్టం, త్యాగం ఉన్నాయి.

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?: జగన్‌పై ఆనం ఫైర్

వైసీపీ అధినేత జగన్ పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఒక మాఫియా నాయకుడే తప్ప, ఎప్పటికీ రాజకీయ నాయకుడు కాలేరని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారి సొమ్మును కూడా దోచుకున్నారని, దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ ప్రవర్తన ఉందని ఆయన మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. తిరుమల పరకామణిలో కేవలం 9 నోట్లు దొంగిలించిన కేసులో రూ.14 కోట్లకు ఎలా రాజీ కుదిర్చారని జగన్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను వైసీపీ నేతల పేర్ల మీద రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. వీడియో సాక్ష్యాలున్నా దీన్ని చిన్న దొంగతనమని జగన్ కొట్టిపారేయడం విడ్డూరంగా ఉందన్నారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని, ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా విమర్శించారు.

## వేలం పాటలపై ఈసీ ఏం చేస్తోంది

రాష్ట్రంలో ప్రలోభాలు, వేలం పాటలతో పంచాయతీలను ఏకగ్రీవం చేస్తుంటే.. ఎన్నికల కమిషన్ ఏం చేస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఆమె శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిణికి ఫోన్ చేసి మాట్లాడారు. ఏకాభిప్రాయంతో జరిగే ఏకగ్రీవాలను తాము స్వాగతిస్తామని అరుణ అన్నారు. ప్రలోభాలు, వేలం పాటలతో జరిగే ఏకగ్రీవాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఏకగ్రీవాల గురించి రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియదని చెప్పడం.. కళ్లుండీ చూడకపోవడమే అవుతుందని అరుణ పేర్కొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 07-12-2025

# స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదు

ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్) :** స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్య బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి వ్యాప్తి గురించి కలెక్టర్ ఆరా తీశారు.నవంబర్ నెల, ఈ రోజు వరకు 44 పాజిటివ్ కేసులు వచ్చాయని, అందరికీ చికిత్స అందించామని 39 మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం 5 మంది ఆసుపత్రిలో ఉన్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని,అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు.. ఈ వ్యాధి తీవ్రమైనది కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఒరియెంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. మైట్ అనే కీటకం కాటు వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఏదైనా కాటు కనిపించిన వెంటనే సమీపంలోని %భాంజ%కి వెళ్లి చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీరనొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) లక్షణాలు ఉంటాయని, వెంటనే సమీప పి హెచ్ సి , యు పి హెచ్ సి ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.జి జి హెచ్ కర్నూలు లో పరీక్ష చేసి కన్ఫర్మేషన్ చేసి, చికిత్స చేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు పొలాల్లో,పొదల్లో ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని,పూర్తిగా వొంటిని కప్పే ఫుల్ షర్టులు, వ్యవసాయంలో ఫుల్ రబ్బరు బూట్లు, ప్యాంట్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో GGH సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డా. ఉమాదేవి, ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా కుర్చీలు బహుమతి



**పుల్లల చెరువు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం పిడికిటి వానిపల్లి జెడ్పీ హైస్కూల్ నందు ఆర్ఎంపీ డాక్టర్ మస్తాన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మీద అభిమానంతో ఉపాధ్యాయులు సమావేశానికి కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని కుర్చీలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు గూడూరు ఎరిక్షన్ బాబుకి కుర్చీలు బహుమతి ఇచ్చిన ఆర్ఎంపీ డాక్టర్ మస్తాన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడికిటవానిపల్లి సర్పంచ్ తోట్ల వెంకట్ రెడ్డి ఆర్ఎంపి మస్తాన్ రెడ్డి జిల్లా డాక్టర్ సెల్ అధికార ప్రతినిధి మరియు డి రాందాస్ మరియు స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం డా. బి. ఆర్. అంబేద్కర్: త్రిపురాంతకం అంబేద్కర్ బాడీ ప్రెసెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య



**త్రిపురాంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో స్థానిక అంబేద్కర్ కళాప్రా%శీ%గణంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య కమిటి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కృష్ణ మోహన్, పశ్చిమ ప్రకాశం ప్రాణదాత సీనియర్ డాక్టర్ యం.శ్రీనివాసరావు, యుపి స్కూల్ ప్రిన్సిపాల్ అచ్చయ్య, బాలవిహార్ స్కూల్ ప్రిన్సిపాల్ కోండ్రు పిచ్చయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ యువతతో కలిసి విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, రూపశిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలకు జీవితాంతం పోరాడిన మహనుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల యోగి బాబు, పాటిబండ్ల సుబ్రహ్మణ్యం, గొట్టిముక్కల నాసరయ్య, నాగెర్ల శ్యాంసుందర్, కూకట్లపల్లి అచ్యుతరావు, గొట్టిముక్కల యోహాను, బొందలపాటి చిన్ని, నీలం దావీదు,తూమాటి సతీష్, నీలం ఇసాక్, చింతగుంట్ల రాజారావు, బొందలపాటి మరియదాసు, పాటిబండ్ల శ్యాం కుమార్, మెడ బలిమి వినయ్, నీసు మరియ బాబు, నీలం పండు, గొట్టిముక్కల రవి,దారా శశి,నాగెర్ల సునీల్ అంబేద్కర్ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిన మహనీయుడు అంబేద్కర్.





**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** బడుగు బలహీన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాలల ఐక్యవేదిక ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు గుంటి అశోక్ కుమార్ కొనియాడారు. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఎర్రగొండపాలెం లో అంబేద్కర్ విగ్రహానికి మాలల ఐక్యవేదిక సభ్యులు మరియు అంబేద్కర్ నగర్ యూత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ నగర్ యువకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న జన్మించారని, ప్రముఖ న్యాయనిపుణుడు, సంఘ సంస్కర్త, స్వతంత్ర భారతదేశం మొదటి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. దేశం పాలన కోసం రాజ్యాంగాన్ని రూపొందించే పనిలో ఉన్న ముసాయిదా కమిటీకి కూడా ఛైర్మన్గా ఉన్నారు అని, అంటరానివారిని ప్రధాన స్రవంతి సమాజంలో చేర్చడానికి, వారి స్థితిని పెంచడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న మరణించారు అని చెప్పారు. కార్యక్రమంలో దళిత నాయకులు మెడబలిమి రాజశేఖర్ శ్రీను కిరణ్ రాంబాబు అఖిల్ చిన్న శ్రీను నాగరాజు నరసింహ, గుంటి రాము, వనపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విమోచకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**జగ్గంపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న పరివర్తన స్థలములో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి ఉపాధ్యాయులు కె.చక్రవర్తి గారి అధ్యక్షతన పూలమాల లేసి ఘన నివాళులర్పించారు ఇన్చార్జ్ హెచ్ఎం దాడి బాబురావు మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాబోయే తరానికి కూడా తన స్ఫూర్తి తో భావి తరాలకు భవిష్యత్తును ఇచ్చే బంగారు బాటు వేయాలని అన్నారు ఉపాధ్యాయురాలు ఎం గంగాభవాని మాట్లాడుతూ అంబేద్కర్ గారు స్త్రీ విమోచకుడని వంటింటికే పరిమితమైన స్త్రీలకు పురుషుడితో పాటుగా సమాన హక్కులు కల్పించినారు పార్లమెంట్ లో హిందూ కోడ్ బిల్ ప్రవేశపెట్టలేదని తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినారు సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఎస్ ఎన్ మూర్తి డి పద్మావతి డి ప్రదీప్ కుమార్ డి గంగాభవాని కె.వి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం పి వాణి జీఎస్ వి ప్రసాద్ జి జయబాబు బి స్వరూప ఎం గంగాభవాని ఆర్ సోమలమ్మ కే రాజు ఎ పరదేశమ్మ తదితరులు పాల్గొన్నారు

# దేశానికి దశ,దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి డా.బాబా సాహెబ్ అంబేద్కర్

ఆయన అందించిన రాజ్యాంగం దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంది.

జగ్గంపేటలో జరిగిన డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు...



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నవ భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ కోవిదులు, ప్రపంచంలో గొప్ప మేధావి, తత్వవేత్త, దేశానికి దిశ,దశా నిర్దేశం చేసిన మహానుభావులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు కొనియాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆర్పిఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పులి ప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గంపేట హైస్కూల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డా. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం, చూపించిన మార్గం నిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప, చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న ఈ దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయంటే అందుకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మార్గదర్శిగా నిలిచిందన్నారు. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా 2047కి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని వికసిత భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రయతిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాని కృషితో ఆర్థికరంగంలో ప్రపంచంలోనే మూడో స్థానానికి భారత్ చేరిందన్నారు. దేశంలో గొప్ప రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ,ప్రజాస్వామ్య విలువలతో ముందడుగు వేస్తే మనం కన్న కలలన్నీ నిజం చేసుకోగలుతామని తెలిపారు. రాజ్యాంగ విలువలతో పనిచేస్తే దేశం, రాష్ట్రం, గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించకపోతే అరాచకం వస్తుందని,నియంతృత్వం వస్తుందని, అరాచకం ప్రబలుతుందని అన్నారు. ఏ ప్రభుత్వమైతే రాజ్యాంగాన్ని మీరి నియంతృత్వంతో ప్రవర్తిస్తుందో వారిని గద్దె దింపే అవకాశం అంబేద్కర్ అందించారని, రాజ్యాంగ విలువలను పాటించే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు అని కొండబాబు అన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుక

పి. వి. రావు మాల మహానాడు ఆధ్వర్యంలో




**నందికొట్కూరు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో రావు. మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. డాక్టర్. వెంకటేష్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ా. ఎ% రావు మాల మహానాడు నాయకులు. ఉపాధ్యక్షులు శ్రీ బండారి శ్రీనివాసులు.పెరుమాళ్ళ. మధు. చెరుకు నడిపెన్న సగినేల భక్షాలు. చెరుకు శేఖర్. కదిరి ధర్మరాజు. కేదం. యేసురత్నం ఆరే. రాజు. డాలు. శ్రీను. వేల్పుల.యేసు రత్నం..పెరుమాళ్ళ. శేషు. బి సురేష్. లక్ష్మన్న. తదితరులు పాల్గొన్నారు .

# శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఎప్పుడు అంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త మాట్లాడుతూ అంబేద్కర్ వీధిలో అవమాన బారాలతో పెరిగి, విద్యలో అసమాన ప్రతిభను చూపి పట్టుదల కృషితో చదివి పట్టభద్రుడయ్యాను, సమాజంలో రగులుతున్న కులమతాల కుంపటిని సమతాసారాన్ని పిండి చల్లార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలు నిజం చేసుకోవాలి,ఎంపిడిఓ ఎ రాజు.



**ఆలమూరు, డిసెంబర్ 6(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ రాజు, ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏ రాజు మాట్లాడుతూ, భారతదేశంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జీవితాన్ని అర్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ సేవలను ప్రతిఒక్కరూ గుర్తించి, ఆయన ఆశయాలను బాధ్యతగా కొనసాగించాలని అన్నారు.అంబేద్కర్ సమాజంలోని వివిధ వర్గాలకు సమాన హక్కులు కల్పించి, భారత రాజ్యాంగానికి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు పటిష్టమైన పునాదిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకూడదని, అతని ఆదర్శాలు సమాజంలోని సమానత్వం, నిజాయితీ, న్యాయం వంటి విలువలకు మార్గదర్శకం అయ్యాయని గుర్తుచేశారు ఎంపిడిఓ ఏ రాజు.బాధ్యత గల ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు రాజ్యాంగపు మౌలిక హక్కులను గౌరవించి, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు పరచాలని అతను అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం డా. బి. ఆర్. అంబేద్కర్

త్రిపురాంతకం అంబేద్కర్ బాడీ ప్రెసెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య





**త్రిపురాంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకంలో స్థానిక అంబేద్కర్ కళాప్రా%శీ%గణంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య కమిటి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కృష్ణ మోహన్, పశ్చిమ ప్రకాశం ప్రాణదాత సీనియర్ డాక్టర్ యం.శ్రీనివాసరావు, యుపి స్కూల్ ప్రిన్సిపాల్ అచ్చయ్య, బాలవిహార్ స్కూల్ ప్రిన్సిపాల్ కోండ్రు పిచ్చయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ యువతతో కలిసి విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, రూపశిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలకు జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల యోగి బాబు, పాటిబండ్ల సుబ్రహ్మణ్యం, గొట్టిముక్కల నాసరయ్య, నాగెర్ల శ్యాంసుందర్, కూకట్లపల్లి అచ్యుతరావు, గొట్టిముక్కల యోహాను, బొందలపాటి చిన్ని, నీలం దావీదు,తూమాటి సతీష్, నీలం ఇసాక్, చింతగుంట్ల రాజారావు, బొందలపాటి మరియదాసు, పాటిబండ్ల శ్యాం కుమార్, మెడ బలిమి వినయ్, నీసు మరియ బాబు, నీలం పండు, గొట్టిముక్కల రవి,దారా శశి,నాగెర్ల సునీల్ అంబేద్కర్ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రెయిన్బో స్కూల్లో 69వ డా"అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళి

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కిశోర్ గౌడ్



**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం శనివారం స్థానిక రెయిన్బో పాఠశాలలో 69వ డా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ దొంతా. కిషోర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ అంటే యేసు శాంతి, ప్రేమ, మానవత్వం కలయిక,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.




**ఆలమూరు, డిసెంబర్ 6(అఖండ భూమి న్యూస్):**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం,రావులపాలెం గ్రామంలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో దైవసేవకులు రావు , అతని కుమారులు,సంఘ విశ్వాసుల ఆధ్వర్యంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోబడ్డాయి. ఈ కార్యక్రమానికి సేవ ప్రతులు, జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామికవేత్త ,అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా కుటుంబ సభ్యులతో పాల్గొని, ఆహ్వానించిన దైవజనులకు విశ్వాసులకు, ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ జరుపుకునే ప్రతి ఒక్కరికి హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ ప్రత్యేక పండుగలో ఏసుప్రభువు బోధనలు జ్ఞాపకం చేసుకుంటూ, ఆయన ప్రేమ, దయ, శాంతి సందేశాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా, మనమందరం ఏకైక హృదయంతో, ప్రేమతో, సహకారంతో జీవించాల్సిన అవసరం ఉంది అన్నారు.ఏసుప్రభువు జన్మించి ప్రజలను ప్రేమతో ఆదుకున్నరని, ఆయన గుణాలను మనం ప్రతిరోజూ జీవితంలో అనుసరించవలసినదని ,శాంతియుత, వాతావరణంలో జీవించాలని అన్నారు. వేదికపై ఇతర ఆధ్యాత్మిక నాయకులు, ప్రముఖులు ,మరియు స్థానికులు కూడా ఎన్నో పవిత్ర స్తుతులు, ప్రార్థనలు చేసి ఈ వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఉప సర్పంచ్ చల్లా లక్ష్మి భూషణం,చల్లా నానాజీ,యువ పారిశ్రామిక వేత్త చల్లా సుధీర్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఆదివాసులతోనే, భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు . శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రాధాకృష్ణ మాట్లాడుతూ: ప్రభుత్వ వైద్య కళాశాల, పాడేరు నందు 244 వివిధ పారామెడికల్ మరియు మినిస్టీరియల్ పోస్టులకు ఒప్పంద మరియు పొరుగుసేవల పద్ధతిలో 29 క్యాడర్లలో ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయుటకుగాను 30 -12 -2024 న ప్రకటన ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. అయితే ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్%డ% కంప్యూటర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ 27 పోస్టులకు భర్తీ చేసేందుకు రిలీజ్ చేశారు జూనియర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని, ఆదివాసి ప్రాంత వైద్య మెడికల్ కాలేజీలో ఆదివాసులకు ఉద్యోగాలు లేకపోవడం చాలా దుర్మార్గమని, ఆదివాసులకు ఇస్తున్న ఉద్యోగాలు కేవలం స్వీపర్ సెక్యూరిటీ పోస్టులతో సరిపెడుతున్నారని ఆదివాసులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు అభివృద్ధి పదంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకొని, మెడికల్ కళాశాలలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పాడేరు వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులన్నీ ఆదివాసులతోనే భర్తీ చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి




**పుల్లల చెరువు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజవర్గం ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు 69 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించుకుంటూ అన్ని స్మరించుకుంటూ ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్ ఆయన జీవితాన్ని త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించి ప్రజలంతా సమానత్వంతో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉండాలని రాజ్యాధికార పరంగా ప్రజలందరికీ హక్కులను విద్యను ఓటును అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు నేను ఈ స్థాయిలో ఉంటానికి కారణం కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ ఆశయాలతో రాజ్యాధికార దిశగా అందరం కలిసికట్టుగా ఆయన ఆశయాలను సాధిద్దాంసాధిద్దాం అని యర్రగొండపాలెం నియోజవర్గం ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు..

# (బీ సి వై) పార్టీ అధ్యక్షులు బోడె. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 11న ఏపీ బీసీ మహా సదస్సు

వై పాలెం నియోజకవర్గ (బి సి వై) పార్టీ ఇన్చార్జ్ పులిమి. ఆత్మరాములు



**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో డిసెంబర్ 11 తేదిన ఏపీ బీసీ మహా సదస్సు జయభద్రంగా జరగనుంది. బీసీ రాజకీయ శక్తిగా కీలకమైన అడుగుల దిశగా బీ సి వై పార్టీ అధ్యక్షులు బోడె. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న ఈ ఏపీ బీసీ మహా సదస్సు రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారాన్ని సాధించేందుకు తీసుకునే నిర్ణయాలకు తొలి అడుగుగా భావిస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జ్ పులిమి. ఆత్మరాములు ఈ సదస్సుకు అన్ని బీసీ వర్గాల నేతలను, కార్యకర్తలను ఆహ్వానించారు. సమావేశం విజయవాడలోని హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రంగ రంగ వైభవంగా జరుగనుండగా, అనంతరం ప్రెస్ మీట్ కూడా ఏర్పాటు చేశారు. కావున ఈ కార్యక్రమంలో అందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా పులిమి. ఆత్మ రాములు కోరారు.

## వైబి పట్నంలో మౌలిక వసతులు కొరకు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారిని మంగ వేణి




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వైవి పట్నం గ్రామంలో మౌలిక వసతులు లేనందున దీనిపై గ్రామంలో యువత జిల్లా కలెక్టర్ కి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఫిర్యాదు చేయగా శనివారం నాతవరం మండల ప్రత్యేక అధికారిని మంగ వేణి ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ గ్రామంలో యువతతో కలిసి పర్యటించి ఉన్న డ్రైవ్ లోని పెరిగిపోయిన చెత్తను తొలగించాలని త్రాగునీరు కొళాయిలు మరమ్మతులు చేపట్టాలని వీధిలైట్లు మరమ్మతులు గురైనందున వాటిని తొలగించి కొత్త వీధిలైట్లు వేయాలని గ్రామస్తులు తెలిపారు వీటిని పరిశీలించి సంబంధిత అధికారులకు నివేదిక పంపిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కూ డ్రపు పైడియ్య నాయుడు తానారి దాసు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి




**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విశాఖలో సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామినిజగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కోడలు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఏఈఓ ఇతర అధికారులు కలిసి ఆమెకు స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వాదాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నానని జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. ఆమె వెంట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూ పాలపట్నం ప్రసాద్, బన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్స్ రైసింగ్ డే సేవా పుష్కరం అందుకున్న అనిమిరెడ్డి వరహాల బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అనిమిరెడ్డి వరహాల బాబు హోంగార్డు విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపినందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ గారి చేతులమీదుగా హోంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా అనకాపల్లి జిల్లాలో సేవా పురస్కారం తోపాటు నగదు పురస్కారం కూడా వరహాలు బాబు అందజేయడం జరిగింది జిల్లా నుండి మొత్తం ఐదుగురిని సెలెక్ట్ కాగా అందులో నాతవరం పోలీస్ స్టేషన్ నుండి వరహాలు బాబు ఒక్కరు

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం (అఖండ భూమి న్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం పట్టణంలోని నల్లవంతెన వద్ద అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లాలలో ప్రతి మండలాలలో ప్రభుత్వ కార్యాలయాలు లోను గ్రామ గ్రామాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, %ణఎం% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, %=ణూ% ప్రసాద్, కంకిపాటి గోపి, నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ, అశెట్టి ఆదిబాబు, లింగోలు పండు, పిండి రాజా, నాగ మానస, నల్లా అజయ్, భాస్కర్ల రామకృష్ణ, అబ్బాయి వెంకన్న, వలవల శివరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## చెర్లోపాలెంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర



**నాతవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేనని ప్రశంసించారు. యువత రాజ్యాంగా నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం.లోవరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ కే.రఫీ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎం.గంగాధర్, డిజిటల్ అసిస్టెంట్ సిహెచ్. వెంకటేష్, వీఆర్పీ పి.నూకరాజు, జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆదర్శనీయుడు వాడల వాడల అంబేద్కర్ 69 వ వర్ధంతి



**గొలుగొండ డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఏ ఎల్ పురం, జోగంపేట, గొలుగొండ, పలు గ్రామాల్లో అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏ ఎల్ పురం లో పంచాయతీ సర్పంచ్ అనకాపల్లి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత ఆద్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జోగంపేట జంక్షన్ లో జోగంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి దేముడు జోగంపేట పేటమాలపల్లి గ్రామ పెద్దలు ఆద్వర్యంలో అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగంపేట జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు అంబేద్కర్ యూత్ సభ్యులు కాళ్ల సత్తిబాబు,కర్రి ప్రకాష్ రావు,కర్రి నర్సయ్య,మజ్జి. సత్యనారాయణ,కళ్లెం.దుర్గాప్రసాద్, గోకాడ.రాజు,కాళ్ళ సత్యవతి, దారకొండ చేపల దేముడు ఏనుకూరి పాపారావు బుంగా మాణిక్యం కుపరాల నర్సింగరావు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో వ్యాధుల నిర్మూలన దిశగా "శేరిన్" సంస్థ ముందడుగు



గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన %-% వాక్సినేషన్ కార్యక్రమాలకు వేగం



**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతాల్లో ప్రతీ సంవత్సరం తీవ్రంగా విస్తరిస్తున్న టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులను తగ్గించేందుకు "శేరిన్ %-% అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ" ముందుకొచ్చింది. మండలంలోని 14 పంచాయతీల తట్టు గ్రామాల్లో నివసించే ప్రజలు ఇప్పటికీ ఊటలు, కాలువల నీటినే త్రాగుతూ ఉండటంతో ఎన్నో కుటుంబాలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు తగ్గించడమే లక్ష్యంగా "శేరిన్" సంస్థ పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించింది. సంస్థ చైర్మన్ మోస్య ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఎం.ఎల్.టి, జి.ఎన్.ఎం వంటి కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, వారిని వాలంటీర్లుగా నియమించి గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారత్ బయోటెక్ కంపెనీ నుండి వ్యాధి నిరోధక టీకాలను అందించి, వాటిని అతి తక్కువ ధరకు ప్రజలకు అందించే పనిలో కూడా సంస్థ ముందంజలో ఉంది. గిరిజన ప్రాంతం వ్యాధి రహితంగా ఉండేలా సంస్థ ప్రతిష్టాత్మకంగా పనిచేస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు "శేరిన్" సంస్థ సభ్యులు దేవీపట్నం మండల ఎంపీడీవో సల్మాన్ రాజ్, ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ క్రాంతి, కొండ మొదలు గవర్నమెంట్ హెల్త్ సెంటర్ వైద్యుడిని మర్యాదపూర్వకంగా కలిసి సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. "ప్రజల ఆరోగ్యాభివృద్ధి కోసం ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుంది. మంచి పని అంటే అన్ని విధాల సహకారం అందిస్తాం" అని ఎంపీడీవో సల్మాన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజవోమంగి సూపర్వైజర్ బి.శ్రీను, ప్రసాద్, కుంజం రమేష్ దొర, నవీన్, సూరిబాబు, గంగాభవాని, వెంకటలక్ష్మి, సత్యదేవి, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 69వ



**డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వర్ధంతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమం ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో గుంతకల్ మండలం కసాపురం గ్రామం నందు నిర్మించిన ఆత్మగౌరవ ప్రతీక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే. ఎల్. స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ, భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి, భారతరత్నగా కీర్తించబడుతున్న మహోన్నతమై వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల అభ్యున్నత కోసం వారి హక్కుల కోసం , అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం ప్రసాదించి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అంతేకాకుండా, మహిళల కోసం ప్రత్యేకమైన చట్టాలను పొందుపరిచి వారి హక్కుల కోసం , పార్లమెంటులో మహిళలకు రిజర్వేషన్లకు కృషిచేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఆశయాలకు, అనుగుణంగా, ఆయన మార్గాన్ని అనుసరించి నడవాలని ఆయన చూపిన మార్గం భారతదేశానికి దిక్సూచి అని కొనియాడారు, ట్యూషన్ మాస్టర్ జిలకర సురేంద్ర మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప వ్యక్తుల్లో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన మహోన్నతమైన చదువులు చదివి ప్రజలందరికీ స్వేచ్ఛను భారత రాజ్యాంగంలో పొందుపరిచారని, ఆయనను నాలెడ్జ్ ఆఫ్ సింబల్ అని కూడా పిలుస్తారని ప్రపంచంలోనే అత్యంత మేధాశక్తి కలిగిన వ్యక్తి మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు, గ్రామీణ పౌర సేవ సమాజం అధ్యక్షులు లాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో గ్రంథాలను చదివి వాటిలోని సారాంశాన్ని తీసుకొని ప్రజలకు తన రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని , దృఢ రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా వి ఆదినారాయణ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు నియంత పాలన ఉండేదని, చట్టాలు లేనివిగా వ్యవస్థలు ఉండేవని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రెండు సంవత్సరములు 11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని రచించి, అందులో పార్లమెంటు విధానము శాసనసభ విధానము జ్యూడిషల్ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ ఎలా నడుచుకోవాలని దిశా నిర్దేశం భారత రాజ్యాంగం ద్వారా చూపిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన మనకు చెక్కుచెదరని రాజ్యాంగాన్ని అందించిన, మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఆలోచన విధానము వర్ధిల్లాలి అంటూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలంటూ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే ఎల్, స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా, అధ్యక్షులు పారా రాఘవేంద్ర, పౌరహక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకులు వి ఆదినారాయణ , గుంతకల్ మండల మాజీ అధ్యక్షులు జి ఆంజనేయులు మాదిగ , గ్రామీణ పౌర సేవ సమాజం అధ్యక్షులు లాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తేజ జానకి రాముడు శ్రీరాములు మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ రమేష్ మాదిగ విశ్వనాథ్ మాదిగ, కృష్ణ, గుడిసె ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.. జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వర్ధిల్లాలి అంబేద్కర్ ఆలోచన విధానం, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి... ఇట్లు.. సామాజిక ఉద్యమ నమస్కారములతో, కేఎల్ స్వామి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, గుంతకల్ మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

## పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు ఆయన నేరప్రవృత్తికి హిందూత్వంపై తనకున్న చులకనకు నిదర్శనం : మాజీమంత్రి ప్రత్తిపాటి

తనలానే రాష్ట్రాన్ని కొల్లగొట్టకుండా చీప్ గా డాలర్లు కొట్టేయడం జగన్ కు నచ్చినట్టు లేదు

ముఖ్యమంత్రి యువత కలలకు రెక్కలందిస్తానంటుంటే.. జగన్ నేరస్తులు, దొంగలకు వత్తాసు పలకడం సిగ్గుచేటు



**చిలకలూరిపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** "కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ ప్రభుత్వ విధానాలు.. చంద్రబాబు పాలనని ఆడిపోసు కుంటున్న జగన్.. 60 సెకన్లకు(నిమిషానికి) 60 అబద్ధాలు చెబుతున్నాడు. ప్రెస్ మీట్ల పేరుతో తన దురభిప్రాయాలు, దుర్లక్షణాల్ని ప్రజలపై రుద్దుతూ ప్రజాభీష్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేవ్ యువత.. విద్యార్థుల ఆశలు నెరవేరుస్తామని, వారి భవిష్యత్ కలల సాకారానికి తాము రెక్కలు అందిస్తామంటుంటే... జగన్ మాత్రం నేరస్తులు, దొంగలు.. దోపిడీదారులు. గంజాయి బ్యాచ్ హక్కులు. స్వేచ్ఛకోసం వెంపర్లాడటం నిజంగా సిగ్గుచేటు. పరకామణి చోరీ చాలా చిన్నదని, దాన్ని ప్రభుత్వం పెద్దదిగా చూపుతోందన్న జగన్ వ్యాఖ్యలు ఆయనలోని నేరప్రవృత్తికి, హిందూత్వంపై తనలో గూడుకట్టుకున్న చులకనభావానికి నిదర్శనం.

**డాలర్లు కాజేయడంపై జగన్ కలత చెందినట్టున్నారు.**

అవకాశాల్ని సద్వినియోం చేసుకొని తనలానే రాష్ట్రాన్ని.. ప్రజల్ని కొల్లగొట్టకుండా చీప్ గా డాలర్లు కాజేయడంపై జగన్ మనసు కలత చెందినట్టుంది. గంజాయి బృందాలకు పరామర్శలు.. నేరగాళ్లకు పదవులు.. దొంగలకు వత్తాసు పలకడం జగన్ కు మాత్రమే తెలిసిన గొప్ప క్రిమినల్ సిలబస్ గా చూడాలి. పరకామణి దొంగల్ని,...వారి నేరాన్నిరాజీ చేసి, తమజేబులు నింపుకున్న ఘనుల్ని సమర్థిస్తున్నజగన్ తన ఇంట్లో దొంగలు పడితే వారిని అలానే సమర్థిస్తాడేమో చెప్పాలి. ఎంతో కష్టపడి దొంగతనానికి వచ్చారని వారిని ఆదరించి.. వారి కష్టాన్ని, సామర్థ్యాన్ని గుర్తించి తగిన ప్రతిఫలం ముట్టచెబుతాడా? లేక దోచుకున్న దానితో పాటు.. వారివద్ద ఉన్నతి కూడా తీసుకొని తన్ని తరిమేస్తాడా? వేంకటేశ్వరుని సొమ్ముని ముట్టుకోవడమే మహాపచారమనే కఠోరసత్యం గ్రహించకపోవడం జగన్ అహంకారమే. కలియుగ ప్రత్యక్షదైవానికి అపార నమ్మకం.. భక్తిశ్రద్ధలతో భక్తులు చెల్లించే మొక్కులు, ముడుపుల్ని తాకిన వారు..వారికి వత్తాసుపలికే వారు స్వామి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదు . ఇది జగన్ కు తెలిసిన సత్యమే.. ప్రెస్ మీట్ల పేరిట తన దురభిప్రాయాల్ని.. తనలోని దుర్లక్షణాల్ని ప్రజలపై రుద్దడాన్ని జగన్ మానకుంటే.. ఆయన రాజకీయ జీవితమే రాష్ట్రంలో రద్దయిపోతుంది. అమెరికన్ డాలర్ల విలువ తెలియని మాజీ ముఖ్యమంత్రి అజ్ఞానం.. రాష్ట్రాన్ని తమను ఎప్పుడు వదిలిపోద్దా అని ప్రజలు ఈసడించుకుంటు న్నారు. ప్రజాభీష్టానికి విరుద్ధంగా రాజకీయాలు చేస్తూ.. రోజురోజుకీ దిగజారిపోతున్న జగన్ ను నమ్ముకున్న వైసీపీనేతల పరిస్థితి మునుముందు 'ఇండిగో' ప్రయాణికుల్లా అగమ్యగోచరంగా మారడం ఖాయం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

## దాత ఆశయాలు నెరవేర్చాలి

- జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించాలి
- వృద్ధులకు, అనాధ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలి
- రూ.2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేస్తుంది
- వైసీపీ చేసిన తప్పులు సరిచేయాలి
- ఉనికి కోల్పోతున్న వైసీపీ
- కిరాయి మనుషులతో కోటి సంతకాలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- ఘనంగా శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం





**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాధ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. జీవకారుణ్య సంఘంలో ఉన్నవారికి ఏమి అవసరమో వాటినే దాతలు అందచేసేలా చూడాలని ఆయన సూచించారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ కోటి సంతకాల సేకరణకు కిరాయి మనుషులను తెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తుచేశారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై. శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో, స్త్రీల క్రిస్మస్..

గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్.



**తూర్పుగోదావరి జిల్లా డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ముఖ్య అతిథులుగా జేగురుపాడు బైబిల్ మిషన్ ( గుంటూరు%ఎశీ%) ఆధ్వర్యంలో బెత్లెహేము స్త్రీల క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు ముఖ్య వాక్యోపదేశం %ఖ%. ప్రసన్న కుమారి బైబిల్ మిషన్ సెక్రటరీ చేయగా %ఖ% ఎస్తేరు దేవదాస్ క్రిస్మస్ గ్రీటింగ్స్ ఇచ్చినారు స్త్రీల క్రిస్మస్ కన్వీనర్ సాక శాంత కుమారి సంఘపాస్టర్ డాక్టర్ రెవ. సాకా మహిమ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి సన్నిధి స్త్రీలు సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దిపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి ఉన్న కుటుంబాల్ని పరామర్శించిన ముద్రగడ గిరిబాబు




**ప్రత్తిపాడు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కుటుంబాలను నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. అగ్నికి సర్వం కోల్పోయిన మూడు బాధిత కుటుంబాలకు బియ్యం, రూ 5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం,విద్యుత్ వైర్లు కారణముగానే అగ్ని ప్రమాదము చోటు చేసుకుందని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మరమ్మత్తుల కన్నా ప్రమాదాలలు జరుగకుండా మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## ఘనంగా 69వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కాట్రేనికోన డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ వర్ధంతి భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కాట్రేనికోన మండలంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీవాడలో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చీకురుమల్లి చక్రధర్, చొల్లంగి వెంకటేశ్వరరావు మట్ట రమేష్, కుంచె రాజు( ఏసుబాబు ), కాంగ్రేగుల సత్యప్రసాద్ ఆర్ పి ఐ నాయకులు నివాళులర్పించారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి





భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమంలో నివాళులు అర్పించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, మరియు పార్టీ శ్రేణులు

**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఆయన ముందుచూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. భరత్ మాట్లాడుతూ ఈ రోజుకి కూడా ఆ మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ గారిని అందరూ స్మరించుకుంటున్నారు అంటే, ఆయన మన భారతీయులందరి కోసం రూపొందించిన రాజ్యాంగమే కారణం, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాల లో మన దేశం ఉందంటే దానికి కర్త మన అంబేద్కర్ అని భరత్ అన్నారు... పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా సమస్త మానవాళి ఈ రోజున మన దేశంలో హాయిగా నివసిస్తున్నారు, దానికి మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అని భరత్ అన్నారు, ఈ కార్యక్రమంలో సిటీ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా విభాగం, కార్యకర్తలు దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, మహమ్మద్ అప్సరి, దాసి వెంకట్రావు, అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బద్దే జార్జ్ ఆంటోనీ, కోరుకొండ మురళి, పాడి రామారావు, తదితరులు పాల్గొన్నారు,

# భారతీయ న్యాయవేత్త సంఘసంస్కర్త డా:బి.అర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి.



**యానం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారతరాజ్యాంగ సృష్టికర్త,ప్రపంచ మేదావి,బడుగు- బలహీన వర్గాల ఆశాజ్యోతి,కులనిర్మూలన అభ్యున్నతికి నాంది పలికిన మహానుభావుడు, అన్నికులాలకు సమన్యాయం కలిగించిన మహోన్నతమైన వ్యక్తి డా:బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా యానాం ఓల్డ్ బస్టాండ్,విజ్ఞాన్ భవన్,ఫరంపేట, మెట్టకూరు తదితర ప్రదేశాలలో అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించిన యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఈసందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ డా:బి.ఆర్.అంబేద్కర్ భారతరాజ్యాంగ నిర్మాతలలో అంబేద్కర్ ఒకరని,ప్రసిద్ధ రాజకీయ నాయకుడు ప్రముఖ న్యాయవేత్త, బౌద్ధ కార్యకర్త, తత్వవేత్త,మానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు, రచయిత,ఆర్థికవేత్త, పండితులు, సంపాదకులు. అంబేద్కర్ తన జీవితాంతం అంటరానితనం వంటి సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి దళితులు ఇతర సామాజికంగా వెనుకబడిన తరగతుల హక్కులకోసం పోరాడారని,కులం పునాదులమీద ఒకజాతినిగాని నీతిని గాని నిర్మించలేమని, ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని,నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు,జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావని, నాపేరుతో పార్టీలు సంఘాలు పెట్టిన వాళ్లంతా నావారసులు కారని,నా సిద్ధాంతాన్ని ఆచరించి-అనుసరించినవాళ్లే నా నిజమైన వారసులని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అంబేద్కరని..జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో అంబేద్కర్ భారతదేశ మొదటి న్యాయ మంత్రిగా నియమితులయ్యారని, అంబేద్కర్ మరణానంతరం 1990లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లపించిందని ఈ సందర్భంగా శాసనసభ్యులు గొల్లపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ- వరదరాజన్,రవిశంకర్, కొల్లు ప్రసాద్,దళిత నాయకులు సబ్బతి లోకేష్,కొల్లు నూకాంబరం, దుగ్గుదూర్తి అనితశ్రీ,గిడ్డి బలరాం,పండు సిద్ధార్థ కుమార్,పెట్టా హరి, దుగ్గుదూర్తి మనోజ్, దుగ్గుదూర్తి శ్రీహరి, శెట్టిబలిజ నాయకులు కాకి నాగేశ్వరరావు, బి.జె.పి నాయకులు దంగుడు బియ్యం సత్యనారాయణ, మోటూరి సత్యదేవ, కనకాల రాజు,లంక బంగారం,పువ్వల భైరమూర్తి,పువ్వల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు హంసాని రామ లక్ష్మణుడు,బహుజన సమాజ్ పార్టీ నాయకులు దూళిపూడి మదు,కోన సత్తయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# క్వారీ మాఫియా దుర్వినియోగం బాధితులపై దాడులు, అధికారుల తప్పుడు నివేదికలు: చర్యలు తీసుకోవాలని కుంజా శ్రీను డిమాండ్



**రంపచోడవరం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం మెటల్ క్వారీ వల్ల తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న బాధితులపై దాడులు, గ్రామ బహిష్కరణలు, అధికారుల తప్పుడు నివేదికలుఈ అన్నింటికీ స్థానిక మైనింగ్ మాఫియా, కొంతమంది అధికారులు కలిసి కుట్ర పన్నుతున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆరోపించారు. బాధితులపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు మైనింగ్ ఏడి, ఎమ్మార్వోపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**నష్టం జరిగినా అధికారుల మాట ఒక్కటే: "సమస్య లేదు"**

నరసాపురం గ్రామంలోని పంటపొలాలు పాడైపోవడం, ఇళ్లలో పగుళ్లు రావడం, టీవీలు దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవుతున్నప్పటికీ బాధితులు చేసిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేశారని కుంజా శ్రీను తెలిపారు. గతంలోనూ మైనింగ్ ఏడి, రంపచోడవరం తహసీల్దార్ కలిసి "క్వారీకి అన్ని అనుమతులు ఉన్నాయ"నే నెపంతో పై అధికారులకు తప్పుడు నివేదికలు పంపారని విమర్శించారు.

**అదే కుట్ర దిరిసనపల్లి గ్రామంలో కూడా పునరావృతం**

ఇటీవలి రోజులుగా దిరిసనపల్లి గ్రామంలోనూ ఆదివాసులు "క్వారీ వల్ల తీవ్ర ఇబ్బందులు" ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు చేస్తుండగా, స్థానిక మైనింగ్ రెవెన్యూ అధికారాలు అక్కడి కొంతమందిని రెచ్చగొట్టి ఫిర్యాదుదారులను బెదిరించేందుకు ప్రోత్సహించారని కుంజా శ్రీను ఆరోపించారు. ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు తెల్ల పేపర్లపై బలవంతపు సంతకాలు తీసుకున్న ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ధైర్యంగా నిలబడ్డ బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ పేరుతో బెదిరించడమేగాక, వారి జీవన విధానాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరిగినట్లు వివరించారు. ఈ ఘటనపై నవంబర్ 19న పోలీసులకు, ఐటిడిఎ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. "అప్పుడే చర్యలు తీసుంటే ఈరోజు ఇంత పెద్ద గొడవ ఉండేది కాదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎంక్వైరీ పేరుతో నాటకం బాధితులపై దాడులకు ప్రోత్సాహం**

నవంబర్ 24న ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదుల మేరకు మైనింగ్ ఏడి, తాసిల్దార్, సిబ్బంది దిరిసనపల్లికి విచారణకు వచ్చినప్పుడే తాను అక్కడే ఉన్నానని శ్రీను చెప్పారు. వారి విచారణ కూడా ముందే రాసిన స్క్రిప్ట్‌లా సాగిందని, "గ్రామ బహిష్కరణ జరగలేదు%ొ% క్వారీ వల్ల ఇబ్బందే లేదు" అనే తప్పుడు నివేదికను



GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY

Lr.No.173/PGRS/2023 Dated: 05.12.2025.

From
M.Anand, M.Sc.,
Asst. Geologist and
District Mines and Geology Officer (FAC),
Paderu, ASR District.

To
The District Collector,
Paderu, ASR District,

Sir,

Sub: Public Grievance Redressal System – ASR District - O/o the District Mines and Geology Officer, Paderu, ASR District – Report on the PGRS Grievance given by Smt. Bellam Gangabhavani (C.No.ASR20251121969, dt. 21.11.2025) of Divisinapalli Village, Rampachodavaram Mandal, Alluri Sita Ramaraju District received online in the PGRS Portal – Report submitted - Regarding.

Ref: PGRS Petition No.ASR20251121969, dated 21.11.2025.

***

I invite kind attention to the subject and reference cited. It is submitted that earlier PGRS Petition is received through PGRS against the two Quarry leases in Sy.No.105 of Naraspuram of Ramapachodavaram Mandal, Alluri Sitharama Raju District filed by Smt. Ballem Gangabhavani, Divisinapalli Village vide PGRS No: ASR20251121969 on 21-11-2025 and as well as to the Sub- Collector, Ramapachodavaram.

In this connection it is informed that I have personally visited Dirisinapalli along with Tahsildar, Ramapchodavaram on 24.11.2025. Earlier some of the Villagers of Naraspuram, Ramapachodavaram (M) have frequently complained against the two Quarry Leases Located in Sy.No.105 of Naraspuram of Ramapachodavaram Mandal, Alluri Sitharama Raju District for which I have personally attended two times before Sub Collector and Project Officer, Ramapachodavaram of Alluri Sitharama Raju District and furnished all permissions held by two Quarry lease holders. At that time, the petitioners and lease holders have attended. Regarding frequent complaints the Sub-Collector, Rampachodavaram has constituted a committee vide proceeding No:489/2025, dated 22.09.2025 with the Assistant Director, Mines & Geology, Rajamahendravaram, Tahsildar, Rampachodavaram (Coordinating Officer), Executive Engineer, Tribal Welfare Department, Rampachodavaram, Environmental Engineer, A.P. Pollution Control Board, Visakhapatnam, Region Deputy Executive Engineer, Panchayat Raj Department, Rampachodavaram and Mandal Parishad Development Officer (MPDO), Rampachodavaram and instructed to inspect and submit factual note to him. Accordingly the committee has inspected the two Quarry leases on 13.10.2025 and report submitted duly conducting a Grama Sabha at Narasapuram.

During the day of visiting regarding present Petition, Petitioner Smt. Ballem Gangabhavani her family have attended and shown the their houses and informed due to blasting their houses were cracked. Further, as per officials observations the quarries are far way from the their houses and the cracks were not occurred due blasting at quarries. Only her family was complained against the quarries. Remaining all families of are not complained against the quarry leases. Further the officials enquired the father of Smt. Ballem Gangabhavani i.e. Sri Chinnala Dora and he told that he went labour work the day before visit ie. 23.11.2025 along with other labours of Dirisinapalli and also informed their family was not expelled from the village of Dirisinapalli Village.

Further it is submitted that, by informing the above facts as per as this office concerned, an endorsement was issued to the Petitioners. A Copy of the endorsement issued now is hereby submitted for kind perusal.

This is submitted for your kind information and for taking necessary action.

Yours faithfully,
M. Anand 5/12/25
District Mines and Geology Officer (FAC),
Paderu, ASR District.

Copy submitted to the Director of Mines & Geology, Ibrahimpatnam for favour of information.
Copy submitted to the Project Officer, ITDA Rampachodavaram for favour of information.
Copy submitted to Sub-Collector, Ramapachodavaram for favour of information.
Copy submitted to the District Mines and Geology Officer, Kakinada for favour of information.
Copy to the Tahsildar, Rampachodavaram for information.

జిల్లా కలెక్టర్‌కు పంపించారని పేర్కొన్నారు.

**"అనుమతులు ఉంటే డబ్బులు ఎందుకు?" ు కుంజా శ్రీను ప్రశ్న**

క్వారీ నిజంగా చట్టబద్ధమే అయితే మైనింగ్ మాఫియా ఎందుకు అధికారులను ముడుపులతో మేనేజ్ చేస్తుందో ప్రశ్నించారు. "సమస్య కళ్లముందు ఉండగా 'సమస్య లేదు' అని నివేదికలు పంపడం%ొ% అందుకు వెనక పెద్ద ముడుపుల వ్యవహారాలున్నాయి" అని ఆయన ధ్వజమెత్తారు. "నర్సాపురం%-%దిరిసనపల్లి%ొ% అదే పాత డిజైన్, అదే తప్పుడు నివేదికలు" గతంలో నరసాపురంలో ఎంక్వైరీ పేరుతో కొంతమందిని రెచ్చగొట్టి బాధితులపై దాడులు చేయించారని, అదే పద్ధతిని ఇప్పుడు దిరిసనపల్లిలో పునరావృతం చేశారని స్పష్టం చేశారు. "దీనికి కారణమైన అధికారులను అంత ఈజీగా వదిలిపెట్టేది లేదు" అని హెచ్చరించారు. బాధితులకు న్యాయం కోసం నిరంతర పోరాటం ఆదివాసి సంక్షేమ పరిషత్ తరపున బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, మైనింగ్ ఏడి కలెక్టర్‌కు పంపిన తప్పుడు నివేదికల ప్రతులను తమకు అందజేశారు అని వివరించారు. క్వారీ నడిపిస్తున్నవారు అధికారులను ముడుపులతో మేనేజ్ చేస్తూ దోపిడీ చేస్తున్నారంటూ వారిపై న్యాయపరమైన చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. డిసెంబర్ 8న కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన బాధితులకు జరుగుతున్న అన్యాయంపై డిసెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

# హెూంగార్డ్స్ పోలీస్ శాఖలో అంతర్భాగము





63 వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.,

**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయం నందు హెూమ్ గార్డ్స్ "రైజింగ్ డే" పరేడ్ నకు జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., గారు ముఖ్య అతిధిగా హాజరైనారు.ఎ ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ కి విచ్చేసిన జిల్లా ఎస్పీ గారికి మహిళా హెూంగార్డ్స్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికినారు. పరేడ్ కమాండర్ గా ఆర్.ఐ (హెూం గార్డ్స్) శ్రీ పి.వి అప్పారావు గారు పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీ గారికి గౌరవ వందనం సమర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...హెూంగార్డులు నిస్వార్థ సేవలు అందిస్తున్నారని, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సేవా దృక్పథంతో హెూం గార్డులు విధులు నిర్వహిస్తున్నారని, పోలీస్ శాఖలో హెూంగార్డుల సేవలు కీలకము అని, పోలీస్ శాఖకు వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచిన శ్రీ బి ఎస్ ఎస్ ఉపేంద్ర పవన్ (%ఎ+%-434), శ్రీ పి. వెంకటరమణ (%ఎ+%-810), శ్రీ వి.జి చౌదరి (%ఎ+%-353), శ్రీ జి.ఎస్.ఎస్ ప్రకాష్ (%ఎ+%-932), శ్రీ జి. ప్రవీణ్ కుమార్ (%ఎ+%-1250) మరియు శ్రీ సిహెచ్. వి సుబ్రహ్మణ్యం(%ఎ+%-357) హెూంగార్డ్స్ కు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు మెమెంటోలు ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి రిటైర్ అయిన ఇద్దరు హెూంగార్డులకు, జిల్లా యూనిట్ హెూంగార్డ్స్ ఒక్కరోజు జీతాన్ని చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్.బి.ఎం మురళి కృష్ణ గారు, అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) శ్రీ ఏవి సుబ్బరాజు గారు, అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) శ్రీ చెంచి రెడ్డి గారు, జోనల్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

రాజ్యాంగ ఆదర్శాలను ఆచరించాలని దళిత నాయకుల పిలుపు



**గోకవరం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం లో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని గోకవరం అంబేద్కర్ నగర్లో దళిత నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, కొవ్వొత్తులు వెలిగించి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందించిన మహత్తర గ్రంథమని తెలిపారు. ప్రజల జీవన విధానం సజావుగా సాగడంలో అంబేద్కర్ కల్పించిన హక్కులు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వం, విద్యా హక్కు, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు గునిపె భరత్, మచ్చ మోహన్, బీజ్జి రాజు, గోలి చిన్ని, బంటుమల్లి ధర్మేంద్ర, జక్కల చిన్ని, ఉల్లి కన్నా, గునుపే భీమరాజుతో పాటు దళిత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి, భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్

డా? బి.ఆర్.అంబేద్కర్ గారి 69వ వర్ధంతి ఘననివాళి అర్పించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ , నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు,




**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద ప్రపంచ మేధావి, భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా? బి.ఆర్.అంబేద్కర్ గారి 69వ వర్ధంతి ఘననివాళి అర్పించిన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు గారు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ గారు, నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు గారు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు చాపల చిన్నరాజుగారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, దాస్యం ప్రసాద్, మొఖమాటి సత్యనారాయణగారు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో ఆధ్వర్యంలో డా బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా నివాళులు

రాష్ట్ర వర్క్చార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య



**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం ఏపీ ఎన్జీవో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వర్క్ చార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య ఆర్ అండ్ బి డివిజన్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య కంభం డివిజన్ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులు కాలవత్ రాము నాయక్ పి శీను మరియు కొంతమంది ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఏలేశ్వరంలో గౌరీ శంకరుల మహెూత్సవాలకు రూ.15 వేలు విరాళం అందించిన ముదునూరి



**ఏలేశ్వరం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** సృష్టికి మూలపురుషులు గౌరీ శంకరుల కథను మానవ జీవితానికి అన్వయించుకోవాలని ప్రతిపాదు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు.ఏలేశ్వరంలో శనివారం ప్రారంభించిన గౌరీ శంకరుల మహెూత్సవాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మురళి రాజు పాల్గొని స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీకి ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ. 15 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, నాయకులు పైల సుభాష్ చంద్రబోస్,బొల్లు నాగేశ్వరరావు,శ్రీ గౌరీ శంకర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కందికుప్ప పళ్ళెమ్మ తల్లి జాతర



**కాట్రేనికోన డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల పరిధిలో కందికుప్ప గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ పళ్ళెమ్మ తల్లి అమ్మవారి జాతర,తీర్థ మహెూత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి,ప్రతి ఏటా రాత్రి 9 గంటలకు ప్రారంభమై తెల్లవారే వరకు ఈ జాతర సాగేది.గరగ నృత్యాలు,డప్పు వాయిద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఈ జాతర ఎంతో వైభవంగా జరిగింది.జాతర సందర్భంగా నిర్వహించిన బాణాసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు,అలాగే శనివారం అమ్మవారి సంబరం మహెూత్సవం కన్నుల పండువగా జరిగింది.పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ అధర్వంలో అన్న సమారాధన నిర్వహించారు, ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఆలయానికి పచ్చని తోరణాలతో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు, ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు,

# సమానత్వ సమాజానికి మార్గదర్శి అంబేద్కర్‌కు ఘన నివాళులు

పాత్రికేయుల ఆధ్వర్యంలో డా!! బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి.



**నందికొట్కూరు, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తిదాయకుడు అని జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి పేర్కొన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లౌకిక భారత రాజ్యస్థాపన లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన గొప్ప మహానేత అంబేద్కర్ అని అన్నారు. భారత జాతిని జాగృతం చేసిన ఆదర్శమూర్తి, సమాజ సంస్కర్త, రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థిక వేత్త, సామాజిక శాస్త్రవేత్త, చరిత్రకారుడు, రాజకీయ కోవిదుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ వారసత్వం అంటే కేవలం ఆయనను స్మరించుకోవడం మాత్రమే కాదని, సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో నిండిన సమాజ నిర్మాణమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పాత్రికేయులు నల్లమల్ల స్వాములు, కూన నాగన్న, సుబ్బన్న, పగడం జయరాజు, వాడాల శేషు, ఊసేనాలం శ్రీనివాసులు, మాల మహానాడు రాజు, పాలమర్రి నాగరాజు, టీడీపీ నాయకులు తమ్మడిపల్లి ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# పలువురి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్



**యానం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజకవర్గంలో పలుగ్రామాల్లో అకాల మరణం చెందిన ఫరంపేట గ్రామానికి చెందిన కమిడి మీరా దాస్ కుటుంబ సభ్యులను, కొండమూరి రాజేశ్వరి కుటుంబ సభ్యులను, అన్యం సత్యనారాయణ, బుదిత శ్యామ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన శాసనసభ్యులు గొల్లపల్లి.. ఈ పరమార్శలలో పండు సిద్దార్థ్ కుమార్, కొల్లు మాధవస్వామి, కవల బాబులు, కొండమూరి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల పరిరక్షణ మన అందరి బాధ్యత - మజ్జి



**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు బడుగు బలహీన వర్గాల అందరికీ వైద్యం అందాలను ఉద్దేశంతో ప్రవేశపెట్టినటువంటి వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను చేయడానికి ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వం యొక్క ప్రయత్నాన్ని మనమందరం నిరసన తెలియజేసి ఆపు చేయాలని మజ్జి. అప్పారావు అన్నారు. ఈరోజు వైయస్సార్ పార్టీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు వార్డు మాజీ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ మజ్జి.నూకరత్నం ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మజ్జి అప్పారావు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో ముందు చూపుతో భవిష్యత్తు అవసరాల కోసం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను నిర్మించి పూర్తిచేసి క్లాసులు కూడా ప్రారంభింప చేశారని అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రైవేటీకరం చేసి పేదలకి అన్యాయం చేయాలని చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, దుర్గ, మేరీ, పల్లెడ. శంకర్, బాబు, డేవిడ్, ఫెరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శ



**రంపచోడవరం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో తామరపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుంజం సోమన్న దొర కుమార్తె ఇటీవల మరణించిన నేపథ్యంలో, గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబం ఎదుర్కొంటున్న తీవ్ర విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున తమ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ధనలక్ష్మి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండా రామకృష్ణ వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ మిత్తివాడ ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ కుంజం వంశీ, మాజీ సర్పంచ్ సారపు బాపిరాజు దొర, మాజీ ఎంపీటీసీ వీరయమ్మ, కుంజం అబ్బులు, రంపచోడవరం సర్పంచ్ బొజ్జయ్య, పోలవరం సర్పంచ్ రామకృష్ణ, రత్నరాజు, చిన్నాల దొర తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



**డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కొనియాడారు. బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, మహిళలకు హక్కులు కల్పించిన నేతగా అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం సీఎంఆర్ షాపింగ్ మాల్ దగ్గర ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయుని జీవితం ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు.. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భారతరత్న డాక్టర్ అంబేద్కర్ కు నివాళులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 24వ వార్డు ఇంచార్జ్ మట్టెల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజా నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. నివాళులు అర్పించిన వారిలో గంగాధర్, అశోక్, సాయన్న, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఆయన బిజెపి పార్టీ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ను అవమానించిన నీచపు చరిత్ర కాంగ్రెస్ వాళ్లదని, బిజెపితో మాత్రమే అంబేద్కర్ ఆశయాలు అమలు అవుతున్నాయన్నారు. నివాళులు అర్పించిన వారిలో పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, సుంకరి రంగన్న, ఆకుల శ్రీనివాస్, ఆకుల రాజు ఉదయ్ గౌడ్,పోల్కం వేణు, యుగంధర్, దొండి ప్రకాష్, రాజు, భరత్, తదితరులు ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

గుడుంబ తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు:దేవాపూర్ ఎస్ఐ గంగారాం





**బెల్లంపల్లి డిసెంబర్ 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లంబాడీతండా (డి) గ్రామ శివారులోని శనివారం గుడుంబా స్థావరాలపై దేవాపూర్ ఎస్ఐ గంగారాం తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు.గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని తెలుసుకొని 1500 వందల లీటర్ల బెల్లం పానకంతో పాటు సామగ్రిని ధ్వంసం చేశారు.అనంతరం గ్రామస్థులతో అయన మాట్లాడారు..గ్రామంలో గుడుంబా తయారు చేసిన విక్రయించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ గ్రామంపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలియజేసారు...

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళులు

-దళిత సంఘాల ఆధ్వర్యంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ శనివారం బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ వైద్యుడు అశోక్ లు ధర్మ చక్రం గల జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకున్నారు. అనగారిన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు మన దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కెర భూమన్న మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని రచించి అణగారిన వర్గాలకు అంబేద్కర్ రక్షణ కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, నాయకులు గుమ్మడి చంద్రయ్య, పింజ భూమేష్, జంగం అశోక్, పింజ పెద్ద భోజన్న, న్యాయవాది జిజి రామ్, ఎల్ టి కుమార్, గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా 600 మంది మహిళలకు పట్టు చీరల పంపిణీ



దళితులు, పేదల సేవే తన ధ్యేయమని కంబాల శ్రీనివాసరావు

**గోకవరం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ఎదుటివారి కష్టాన్ని తీర్చడం ద్వారానే తనకు నిజమైన ఆనందం లభిస్తుందని, కులమతాలకు అతీతంగా దళితులు మరియు పేదల కోసం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా బీజేపీ దళిత యువత ఆధ్వర్యంలో గోకవరం పాత అంబేద్కర్ మరియు న్యూ అంబేద్కర్ కాలనీల్లో శనివారం భారీగా పట్టు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 600 మంది క్రైస్తవ మహిళలకు ఉచితంగా పట్టు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు మరియు పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాలనీల్లో ప్రజలు ఆయనకు బాణసంచా కాల్పులతో, పూలదండలతో, మహిళలు



హారతులతో ఉత్సాహభరిత స్వాగతం పలికారు. శాలువా కప్పి, భారీ గజామాలతో ఘనంగా సత్కరించారు. తరువాత న్యూ అంబేద్కర్ కాలనీలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు క్యాండిల్స్ వెలిగించి శాంతి%-%ప్రేమలకు ప్రతీకగా క్రైస్తవ సమాజంతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

"మనిషిగా మనం ఒకరివారికి ఒకరు అండగా నిలబడాలి. ఎవరికీ నచ్చిన దేవుణ్ణి వారు భజించొచ్చు. ఇతరులను విమర్శించడం, వెటకారం చేయడం వంటి చర్యలు సమాజానికి హానికరం. భారతీయ జనతా పార్టీ హిందువుల పార్టీ కాదు, భారతీయుల పార్టీ. అన్ని మతాలు, అన్ని కులాలు ఇందులో



ఉన్నాయి. నా సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ దళితులు, పేదల కోసమే కొనసాగుతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, కర్రి మణికంఠ, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, మండే గౌతమ్, అంబటి శ్రీను, గనిరాజు, తుమ్మల బుజ్జి, దుర్గారావు, దార శ్రీను, మందపాటి సతీష్, పిల్లి హర్ష, కేబుల్ రాజు, వెంకన్న, అభి, వీరబాబు, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ

**రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. భారతదేశం లో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. తనకు ఎదురైన కుల వివక్షత అసమానతలు ప్రజలకు రాకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా రచించారని అన్నారు. భారత రాజ్యాంగ రచన భారాన్ని ఆయన బుజస్కంధాలపై వేసుకొని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రాజ్యాంగ రచన సాగించారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత ప్రజలకు దిశా నిర్దేశాన్ని చేసి అశువులు బాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను 140 కోట్ల మంది ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు తీసుకుని వెళ్లి భారతదేశమునే ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలపవలసినటువంటి అవసరం ఉందని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలయ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఆయన ముందుచూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. సిపిఎం నాయకులు టి అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగా న్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరించి కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందని అన్నారు. బిజెపి నిరంకుశ విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, ముఖమాటి సత్యనారాయణ, అర్ధాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు , కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి , కప్పల వెలుగు కుమారి, కోసూరు చండీప్రియ, ముప్పిడి రాజు, ఇసుకపట్ల రాజేష్, మహమ్మద్ అప్సరి, దాసి వెంకట్రావు, అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బద్దే జార్జ్ ఆంటోనీ, కోరుకొండ మురళి, పాడి రామారావు, సమ్మతం గన్నయ్య, పులిదిండి ఆనంద్ కుమార్, మర్రి బాబ్జి, పిక్కి నాగేంద్ర, తగరం సురేష్, మరుకుర్తి నరేష్ కుమార్, యనమల రంగబాబు, మీనాక్షి రెడ్డి, కౌలూరి వెంకట్రావు, కప్పల సతీష్ ప్రసాద్, ఏలేటి రాజారావు, ప్రసన్నకుమార్, దొరబాబు, దీయన ఠాగూర్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదికి నోటీసులు ఇచ్చి న్యాయవాది సమక్షంలోనే రాజీ కుదర్చాలి

-లోక్ అదాలత్ లో రాజీ కోసం ఒత్తిడి తేవద్దు..

-బలవంతం చేసి పోలీసులపై నమ్మకం పోయేలా చేయవద్దు..

-జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి భారత లక్ష్మి..

-విడిసి దురాగతాలు అధికంగా ఉన్నాయి -వారి అరాచకాలను అరికట్టాలి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, లోక్ అదాలత్ లో రాజీ పడే కేసులను మాత్రమే పరిష్కరించాలని, రాజీ పడితే విలువైన సమయం డబ్బు వృధా కాదని జిల్లా సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మి చెప్పారు. ఆర్మూర్ మున్సిఫ్ కోర్టు మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి అధ్యక్షతన న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ లో గ్రామాభివృద్ధి కమిటీల దురాగతాలు అధికంగా ఉన్నాయన్నారు, వీడీసీల వ్యవస్థ చేస్తున్న అరాచకాలను అరికట్టాలన్నారు. తాను తాళ్ల రాంపూర్ గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వీడిసిల అరాచకాలు తగ్గుతున్నాయని, చట్టాలను ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టాలను చేతుల్లోకి తీసుకోవద్దని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్మ ఎవరిని వదిలిపెట్టదని, తప్పు చేసినవారిని కర్మ వెంటపడి శిక్షిస్తుందన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజలను వేధిస్తే జాప్యం చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసులే కేసులు పెట్టి తిరిగి లోకదాలత్ లో రాజకీయాలని చెప్పడం న్యాయ సమ్మతం కాదన్నారు. ఇరువర్గాలు రాజీ పడతామంటేనే పోలీసులు రాజీ కి తీసుకురావాలని సూచించారు. ఒత్తిడి పెట్టి పోలీసులు రాజీ కుదర్చవద్దన్నారు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానంతో కూడిన అంశాలు ఉంటాయి, కాబట్టి పోలీసులు ఒత్తిడి చేస్తే మంచిది కాదన్నారు. లోక్ అదాలత్ లలో ఏ కేసు రాజకీయ న్యాయవాదికి నోటీసులు ఇచ్చి, న్యాయవాది సమక్షంలో ఇరు వర్గాలకు రాజీ కుదుర్చాలని పేర్కొన్నారు. దేశంలో క్రైమ్ అనేది అక్షయపాత్ర లాంటిది కాబట్టి న్యాయవాదులకు కేసులు వస్తూనే ఉంటాయని, ఒక కేసు పోతే 10 కేసులు వస్తాయి కాబట్టి న్యాయవాదులు అధైర్య పడొద్దు అన్నారు. ఆర్మూర్ లో ఏ డీజే కోర్టు కోసం ప్రతిపాదనలు వెళ్లాయని తెలిపారు. ఫోక్సో కేసులపై పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆడపిల్లలే కాదు మగ పిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. శిథిలావస్థ లో భవనాన్ని వాడుకోవచ్చని ఆర్ అండ్ బి అధికారులు ధ్రువీకరించాలన్నారు. ఆర్మూర్ లోని కోర్టు రెండవ అంతస్తులో భవన నిర్మాణానికి రూ.8 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని అడ్మినిస్ట్రేషన్ మంజూరి రావాల్సి ఉందన్నారు. ఈ



సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి నవ్యశ్రీ, న్యాయమూర్తి గట్టు గంగాధర్, ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి, ఎస్బిఐ కార్తీక్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాందేశ్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్టడి ఆనంద్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్, న్యాయవాదులు కొండి పవన్, జిజి రామ్, ఖాందేశ్ సంగీత, బొచ్కర్ వీణ, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుక





**బెల్లంపల్లి డిసెంబర్ 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి ఫోటోకు అలాగే కాంటా చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ సమితి కార్యదర్శి ఆడెపు రాజమౌళి రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్యలు మాట్లాడుతూ...అంబేద్కర్ గారు భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి అన్ని వర్గాల ప్రజల హక్కులకు జీవించడానికి భద్రత ప్రశ్నించే భావాలను వ్యక్తి స్వేచ్ఛ లను భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహా మేధావి.ప్రస్తుతం కేంద్రంలో పరిపాలించుచున్న మతతత్వ బిజెపి పరిపాలనలో రాజ్యాంగ మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి మతతత్వాన్ని ప్రోత్సహిస్తూ నిరంకుశ పాలన సాగిస్తుంది.ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుటకు ప్రజలు పోరాటాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడినది తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ జిల్లా సమితి సభ్యులు దాసరి శ్రీధర్,కొంకుల రాజేష్,రత్నం రాజం,పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్,ఇనుముల రాయమల్లు,కలువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు... తుంపల్లి గ్రామ ప్రజలారా ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి బోయ రామచంద్రయ్య తుంపల్లి గ్రామంలో దూసుకెళ్తున్న ఇంటింటి ప్రచారం కత్తెర గుర్తుకే మన ఓటు షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో చౌదరిగుడా మండలంలోని తుంపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా తుంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోయ రామచంద్రయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది అనంతరం సర్పంచ్ అభ్యర్థి బోయ రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నీటి సదుపాయాలు రహదారులు విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ మెరుగులు ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొని ప్రచారానికి తమ మద్దతును తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిందని ఆశీర్వదించి గ్రామ అభివృద్ధి తీసుకెళ్తానని గ్రామ పెద్దలు యువకులు , మహిళలు నరసింహారెడ్డి దేపల్లి అంజయ్య బోయ భగవాన్ గట్టుపల్లి రాజు దే పల్లి నరసింహ అల్లం బుచ్చయ్య సత్తిబాబు అల్లం పెంటయ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**భద్రాచలం, డిసెంబర్ 06(అఖండ భూమి న్యూస్)** మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఏఎంసీ కాలనీలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పండ్లు,రొట్టెలు పంపకం చేసినారు.మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ..అంబేద్కర్ ఉన్నప్పుడు ఎన్నో సేవా కార్య క్రమాలు చేశారని ఆయన సామాజిక అసమానతల మీద అనేక పోరాటాలు చేయడమే కాకుండా వెనక బడ్డ కులాలకు రాజకీయ అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక న్యాయ శాఖా మంత్రిగా పదవి చేపట్టిన ఘనుడని కొనియాడారు.కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అసమానతలకు అతీతంగా ఇప్పుడు అందరూ బతుకుతున్నారని సామాజిక సమానత్వం కల్పించి ప్రతి ఒక్క జీవికి జీవించే హక్కు,స్వేచ్ఛ హక్కులు కల్పించి ఆయన ఎనలేని సేవలు చేసిన ఆ మహానుభావుడు డిసెంబర్ 05 మరణించిన రోజు అని సందర్భంగా తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో చీకటి దశం బాబు ,యేసు,రామకృష్ణ,శాంతిరాజు,మంజువాని,సత్యవతి,సుహాసిని,సుజాత, దుర్గ, అంది హరీష్,నాని, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**బెల్లంపల్లి డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని %ణతీ దీ=% అంబేద్కర్ చౌరస్తా కాంట ఏరియాలో ఉమ్మడి దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో %ణతీ దీ=% అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చిలుక రాజనర్సు మాట్లాడుతూ. మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని అంబవాడలో వెనకబడిన మహర్ కులానికి చెందిన రాంజీ సత్పాల్ మలోజీ. భీమబాయి దంపతులకు 14వ సంతానంగా బీమ్ రావు జన్మించాడు అన్నారు.అయన విద్యాబ్యాసం కూడా చాల అవమానాలతోనే సాగింది అందరూ విద్యార్థులు తరగతి గదిలో కూర్చొని చదువుకుంటే అంబేద్కర్ మాత్రం తరగతి గది బయట కూర్చొని చదువుకునే వాడన్నారు.ఆ సమయంలో ఉపాధ్యాయుడు బోర్డు మీద ఒక లెక్క రాసి విద్యార్థులతో చేయమనగా ఎవరు చేయకపోవడంతో ఆ లెక్కను భీమ్ రావు సునాయసంగా చేయగా,ఆయనలోని ప్రతిభ గుర్తించిన ప్రత్యేక చొరవ తీసుకొని విద్యాబ్యాసం చూపించడమే కాకుండా ఆయన పేరును అంబేద్కర్ గా పెట్టారు. ఆయన ఎన్నో ఒడిదుడుకుల మధ్య బరోడా రాజు గారి సహాయంతో లండన్ లో ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నో డిగ్రీలు పొందారు అన్నారు.విద్యా పూర్తి అయ్యాక బరోడా రాజు గారి వద్ద కొలువులో చేరారు ఉన్నత స్థాయిలో ఉద్యోగంలో ఉన్న కూడా నిమ్న కులం కావడంతో ఆయన కింది స్థాయి ఉద్యోగులనుండి కూడా చాల అవమానాలు ఎదురుకున్నారన్నారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్ని పత్రికలు నడిపాడు అస్పృశ్యుల మీద అణగారిన వర్గాల పై వివక్షను ప్రశ్నించాడు.1932 లో మెక్ డోనాల్డ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల సందర్భంగా కమ్యునల్ అవార్డ్ ద్వారా నిమ్మవర్గాలకు ఓటు హక్కుతో పాటు ప్రత్యేక నియోజక వర్గాలను



కల్పించారన్నారు. అదేకాకుండా %ణతీ దీ=% అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్త్రీలకు విద్య,ఉపాధి ప్రసూతి సెలవులు,ఆస్తిలో సమాన వాటా కోసం హిందూ కోడ్ బిల్ ప్రవేశ పెట్టారు అప్పటి ప్రభుత్వానికి సంపూర్ణంగా మెజార్టీ ఉన్నప్పటికీ హిందూ కోడ్ బిల్ విగిపోవడంతో తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి మహిళల పక్షపాతిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.మహద్ గ్రామంలోని చౌదర్ చెరువు వద్ద త్రాగు నీరు కోసం సత్యహగ్ర పోరాటంలి చేశారన్నారు. %ణతీ దీ=% అంబేద్కర్ డాక్టరేట్ కోసం ఆయన రాసిన ప్రోబ్లం ఆఫ్ రూపీ అనే గ్రంథం రాయడం కారణంగానే రిజర్వు బ్యాంక్ ఏర్పాటు చేశారన్నారు.అందువలన ఇండియా కరెన్సీ నోట్లపైన %ణతీ దీ=% అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుందన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశానికి రాజ్యాంగాన్ని రాయడంలో ఆయనే ప్రధాన భూమిక పోషించినందున ఆయనను భారత రాజ్యాంగ నిర్మాత అని గౌరవిస్తారు అన్నారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్నారు.%ణతీ దీ=% అంబేద్కర్ గారి గొప్పతనాన్ని ్ఞనాన్ని మేదోపటిమను గుర్తించిన ప్రపంచ దేశాలు ఆయన పుట్టిన రోజును





ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా నామకరణం చేసిందన్నారు. చివరగా ఆయన హిందూ మతాన్ని వొదిలి బౌద్ధ మతాన్ని లక్షలాది మందితో కలిసి స్వీకరించారన్నారు. ఆయన 1956 డిసెంబర్ 06 తేదీన డిల్లోని ఆయన స్వగృహంలో నిద్రలోనే మహానిర్యాణం చెందారు అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళిలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గోమాస రాజం ప్రధాన కార్యదర్శి, కారెంగుల మల్లేష్ కార్యదర్శి,ఎల్తూరి శంకర్,గంగారపు రమేష్ కార్యదర్శి మాస మురళి సలహాదారు,కాసర్ల యాదగిరి, సబ్బాని రాజనర్సు,ఎనగందుల శివాజీ, గోగర్ల శేఖర్,మహేందర్,రాంచందర్, ఆరేపల్లి బానేష్,రామగిరి రాజలింగు బూడిద శంకర్,తదితరులు పాల్గొన్నారు...

# రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం..

అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి..

రెబల్ శ్రీను ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**సూర్యాపేట, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించాలని మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సి సెల్, ఐఎన్ టియుసి పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను (రెబల్) అధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఖమ్మం రోడ్డు సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్న కుటుంబంలో పుట్టిన స్వశక్తిగా ఎదిగి ప్రపంచ నాయకునిగా ఏదిగారు.బావితరాలకు మార్గదర్శిగా



నిలిచారు. భారతదేశానికి రాజ్యాంగానికి అందించిన మహోన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా.అంబేద్కర్ అని అన్నారు. వారి జీవితం మొత్తం దేశానికి, అణగారిన పేద బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలని అన్నారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జీవించాలని సూచించారు.కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, పిడమర్తి నాగరాజు(డి ఆర్), ,బొజ్జ సంజయ్, పిడమర్తి ఉపేందర్,చింత మల్ల రమేష్,కుమ్మరికుంట్ల వేణు,నాగుల వాసు,రుద్రంగి రవి,చింత వెంకన్న, పందిరి మల్లేష్, సాజిత్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో నూతన విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం




విద్యార్థులు నూతన అవకాశాలను సృష్టించుకోవాలి ప్రొఫెసర్. కే అపర్ణ

**డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విశ్వ విద్యాలయంలో నూతనంగా చేరిన విద్యార్థులకు క్యాంపస్ ను పరిచయం చేస్తూ ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా %చీూ% యూనివర్సిటీ సమన్వయ కర్త ,బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ డా.అపర్ణ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులు ఐతే తర్వాత నుంచి చదువుచెప్పే గురువులు ఆదర్శం అన్నారు. అలాంటి గురువులను,తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా చేరిన విద్యార్థులకు



విశ్వవిద్యాలయంలో ఉండే అవకాశాలను ఉపయోగించుకోవాలని భవిష్యత్ ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని,వాళ్ల కష్టాలను గుర్తించాలని అన్నారు. ఇప్పటినుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకోసం తగిన లక్ష్య సాధనతో పని చెయ్యాలని అన్నారు.ప్రపంచీకరణ దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ఉద్యోగాలను సృష్టించుకోవాలని, తద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మనం మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా తయారుకావాలని అన్నారు. ఉన్నత విద్యాసంస్థలలో చదివి కూడా స్వంత వ్యాపారాలు చేస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని అవకాశాలు సృష్టించుకోవాలని అన్నారు. అందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు.అందులైన మహిళలు క్రికెట్ ప్రపంచ కప్ సాధించారని,వికలాంగురాలైన అరుణిమా సిన్హా ఎవరెస్ట్ అధిరోహించారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అందించే సౌకర్యాలను ఉపయోగించుకొని ఎదగాలని అన్నారు. ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్



మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. ఇక్కడి అధ్యాపకులు అన్ని రకాలుగా అనుభవం కలిగిన వారని తెలిపారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్,జియో ఇన్ఫర్మాటిక్స్ లాంటి కోర్సు లకు అధునాతన ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. అధునాతన లైబ్రరీ సౌకర్యం ఉందన్నారు. కాబట్టి విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని పిలుపునిచ్చారు. గతంలో ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో మంచి ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. కొంత మంది సైంటిస్ట్ లుగా స్థిర పడ్డారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం డా.నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి, %ూూా=ూా% డా. సరిత పిట్ల ఫిజిక్స్ హెడ్ డా.మోహన్ బాబు, సోషల్ వర్క్ హెడ్ డా.అంజయ్య బందెల,కెమిస్ట్రీ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.నాగరాజు, ఫిజిక్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.హరిత లక్కరాజు, అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.సంతోష్ గౌడ్ డా.పోతన్న, శ్రీకాంత్ మరియు వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 63వ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం

కామారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహణ

హెూమ్ గార్డ్స్ సేవలు అమూల్యం ు శాంతి భద్రతల పరిరక్షణలో

వారి పాత్ర వెలకట్టలేనిది

హెూమ్ గార్డ్స్ పరేడ్‌లో ఎస్పీ గౌరవ వందనం స్వీకరణ %-%

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** 63వ హెూమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డ్స్ ఆఫీసర్స్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గౌరవ వందనం స్వీకరించి, హెూమ్ గార్డ్స్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్‌ను పరిశీలించారు. హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎస్పీ వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హెూమ్ గార్డ్స్ దేశ భద్రత, శాంతిభద్రతలు, అత్యవసర పరిస్థితుల్లో అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. 1946లో బొంబాయిలో ప్రారంభమై 1962 చైనా దాడుల అనంతరం దేశవ్యాప్తంగా స్వచ్ఛంద దళాలందరినీ ఒకే సంస్థగా ఏకం చేసి బలోపేతం చేసిన హెూమ్ గార్డ్స్ వ్యవస్థను ప్రస్తావిస్తూ, జిల్లాలో చేపట్టిన పలు సంక్షేమ చర్యలను వివరించారు. జిల్లా ఏర్పాటు నాటినుంచి మెడికల్ గ్రాంట్లు, కరోనా సమయంలో ప్రత్యేక సహాయం, సహజ/ప్రమాద మరణాలపై ఎక్స్-గ్రేషియా, ఫ్యూనరల్ చార్జీలు, వెల్ఫేర్ గ్రాంట్లు అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 234 మంది హెూమ్ గార్డ్స్ కు వులెన్ జాకెట్స్ మరియు రేన్ కోట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా రోజువారీ విధి భత్యం ?921 నుండి ?1,000కు, పరేడ్ అలవెన్స్ ?100 నుండి ?200కు పెంపు జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరణించిన 23 మంది హెూమ్ గార్డ్స్ కుటుంబాలకు ప్రభుత్వం ?1.15 కోట్లు విడుదల చేసిందని, కామారెడ్డి జిల్లాలో ఇటీవల మరణించిన హెచ్ జి-247 జి. శ్రీనివాస్ కి 5 లక్షల రూపాయలు మంజూరై త్వరలో కుటుంబానికి



అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హెూం గార్డ్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హెచ్డిఎఫ్సి మరియు ఆక్సిస్ బ్యాంకులతో ప్రత్యేకంగా రూపొందించిన మెడికల్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ?33 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్, ?10,000 అవుట్‌పేషెంట్ చికిత్స, రెండు ఫుల్ బాడీ చెక్-అప్ వోచర్లు, కుటుంబ సభ్యులకు వర్తించే వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుక వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల వంటి ముఖ్య సందర్భాల్లో పని ఒత్తిడి ఉన్నప్పటికీని, హెూమ్ గార్డ్స్ అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అభినందించారు. సాంకేతిక విధులు, సిసిటీఎన్ఎస్, రైటర్స్ పనులు, విపత్తు నిర్వహణ, వరదల్లో రక్షణ చర్యల వంటి పలు బాధ్యతల్లో హెూమ్ గార్డ్స్ ముందుండి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలో నిరంతరం సేవలందిస్తూ పోలీస్ శాఖకు మరియు రాష్ట్రానికి గౌరవం తెస్తున్నారని ప్రశంసించారు. ఎండ, వాన, చలి నుండి రక్షణగా రేన్ కోట్స్, వులన్ జాకెట్స్, కంటి అద్దాలు పంపిణీ చేయడం సంక్షేమ చర్యల్లో భాగమని తెలిపారు. ఈ సందర్భంగా విధుల్లో ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రతిభ కనబరిచిన హెూమ్ గార్డ్స్ అధికారులకు ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యన్. మధుసూదన్, ఆర్ఐలు యన్. కృష్ణ, నవీన్, సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు హెూమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

రాజ్యాంగాన్ని మార్చాలనుకునే బిజెపి కుట్రలను సాగనివ్వం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దినంగా నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ



**సూర్యాపేట, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేదానికి రాజ్యాంగాన్ని అందించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం రైతు బజార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబి.ఆర్ దళితవాడల్లో పుట్టిన అంబేద్కర్ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడి రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించడన్నారు. తన కుటుంబాన్ని త్యాగం చేసి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం చేసే కుట్రలను సాగనివ్వమని రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ అంబేద్కర్ కు వచ్చాక పీట వేసారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, నాయకులు ఎర్రమళ్ళ రాములు, , పిట్టల భాగ్యమ్మ, మురళి తదితరులు ఉన్నారు.

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత వర్ధంతి.






**భద్రాచలం, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం భద్రాచలం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం గారు మాట్లాడుతూ.... ఈ దేశంలో అన్నగారినవర్గాలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రతత్వం కోసం పెద్ద యుద్ధమే చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ ఈ దేశానికి దిశా దశ చేసిన గొప్ప దార్శనీకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్,సెక్రటరీ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు,మాదిగ జేఏసీ నాయకులు ముద్దా పిచ్చయ్య, గురజాల వెంకటేశ్వర్లు, తోకల దుర్గాప్రసాద్, విసంపల్లి ముత్యం, బొక్క పున్నయ్య,గుండె సుహాసిని, వలదాసు వెంకట నరసమ్మ.

# ఘనంగా బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, అపార విజ్ఞాన సంపన్నుడు, దీనజన ఉద్ధారకుడు, పోరాటమే జీవితంగా మార్చుకున్న త్యాగశీలి, భారతరత్న డా. బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలోని వాసవి పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాల వేసి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శనివారం నివాళులు అర్పించారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నిలిచే అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆ మహనీయుడు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి...!!!





**నల్గొండ జిల్లా డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత నల్గొండ డిస్టిక్ చైర్మన్ బోడ స్వామి అలాగే నల్గొండ డిసిసి గారితో దేవరకొండ ఎమ్మెల్యే గౌరవ శ్రీ బాలు నాయక్ కలిసి ఆయనతో దేవరకొండలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సీఎం కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది...

# ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్..!!!



**చండూరు మండలం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ను ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గట్టుపల్ మండలం, తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...

# గెలుపు దిశగా సర్పంచ్ అభ్యర్థి భీమరాజు నర్సింగ్...!!

కొండాపురంలో బి.ఆర్.ఎస్. మద్దతు ఫుట్ బాల్ కె.



**చండూరు మండలం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలంలోని కొండాపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి భీమరాజు నర్సింగ్ శుక్రవారం రోజున కొండాపురం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలని మీ అమూల్యమైన బ్యాలెట్ లోని నాలుగు నెంబరు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పలువురు గ్రామ ప్రజలు ప్రచారానికి స్వాగతం పలికారు. అంతే కాకుండా తప్పకుండా ఫుట్ బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఉప్పునుతుల చంద్రయ్య, కర్నాటి రవి, బరిగేల నగేష్,యాదయ్య, శ్రీశైలం, ప్రసాద్, కొమ్ము గణేష్, రవి, శేఖర్, శివ,మహిళలు సత్తయ్య,చంద్రమోలి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా పంపిణీలో అక్రమాలపై ఉక్కు పాదం...!!

పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డి.టీ మాచన రఘునందన్.



**చండూరు మండలం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పంపిణీ ప్రతిష్టాత్మక మైనదని దాన్ని ప్రహసనం చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు.శనివారం నాడు ఆయన చండూరులో పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ, రేషన్ బియ్యం రవాణా చేసే లారీల కు జీ పి ఎస్ వ్యవస్థ ఉందా లేదా అని ప్రశ్నించారు.సి సి కెమెరా లు ఎప్పటినుంచి పని చేయడం లేదని ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా చౌక దుకాణాలకు రేషన్ చేసేయాలని రఘునందన్ సూచించారు.గిడ్డంగి లో ఉన్న నిల్వలను పరిశీలించారు. గిడ్డంగి ని పొరుగు సేవల వ్యక్తి నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## తుంపల్లి గ్రామంలో దూసుకెళ్తున్న ఇంటింటి ప్రచారంలో బోయ లక్ష్మయ్య బ్యాట్ గుర్తుకే మన ఓటు



**రంగారెడ్డి జిల్లాషాద్ నగర్ నియోజకవర్గం అఖండ భూమి డిసెంబర్ 6:** షాద్ నగర్ పరిధిలో చౌదరిగుడా మండలంలోని తుంపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా తుంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోయ లక్ష్మయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది అనంతరం సర్పంచ్ అభ్యర్థి బోయ లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నీటి సదుపాయాలు రహదారులు విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ మొరుగులు ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా యువ నాయకులు మహిళలు గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొని ప్రచారానికి తమ మద్దతును తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిందని ఆశీర్వదించి గ్రామ అభివృద్ధి తీసుకెళ్తానని గ్రామ పెద్దలు యువ నాయకులు మహిళలు కార్యకర్తలు ఈశ్వరయ్య బావయ్య అందరూ పాల్గొన్నారు

## అయోధ్య పూర్ తండ ప్రజలారా ఒకసారి ఆశీర్వదించండిలిజరుపల గోపాల్ నాయక్

కత్తెర గుర్తుకే మన ఓటు...

అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి



**షాద్ నగర్, డిసెంబర్ 06( అఖండ భూమి ):** అయోధ్య పూర్ తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జరుపుల గోపాల్ నాయక్ కత్తెర గుర్తుకు నామినేషన్ వేయడం జరిగింది.గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థులను కోరారు.సందర్భంగా మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. అనే ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు.గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు.అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు మరియు కార్యకర్తలు అందరూ లిబియా నర్సింలు రాములు చందర్ మోహన్ మంగలాల్ గణేష్ శ్రీకాంత్ కిషన్ సతీష్ కేతావత్ కార్యకర్తలందరూ యువకులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు

## చించోడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి ప్రచారం చాలా వేగంగా నడుస్తుంది రాక్యల శ్రీనివాస్

చించొడ్ గ్రామ ప్రజలు ఒక సారి అవకాశం ఇవండీ అభివృద్ధి చేసి చూపిస్తా



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అఖండ భూమి డిసెంబర్ 6:** షాద్ నగర్ పరిధిలోని చి%శీ%చోడ్ గ్రామం తరఫున సర్పంచ్ అభ్యర్థిగా రక్యాల శ్రీనివాస్ శనివారం రోజు ఇంటింటి ప్రచారము నిర్వహించారు ఇంటింటి ప్రచారము నిర్వహించారు గ్రామ ప్రజలు అభిప్రాయాలు తెలుసుకుంటూ గ్రామ సమస్యలు వినూత్నంగా పరిష్కరించి గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు మరియు వాడు మెంబర్లను గెలిపించగలరని మనవి ఒకటోవాడు స్వరూప రాములు రెండు వాడు రాజుంశేఖర్ మూడోవాడు యాదమ్మ నాలుగో వార్డ్ సంతోష్ నాయక్ ఐదో వాడు శిరీష సురేష్ ఆరవ వాడు రాజేందర్ రెడ్డి ఏడవ వాడు రాంచందర్ ఎనిమిదో వాడు స్వరూప యాదగిరి తొమ్మిదో వాడు యాదయ్య పదో అవార్డ ఉమా మహేశ్వరి మరియు ఈ సందర్భంగా ఈ వార్డ్ మెంబర్ లందరూ చించోడు గ్రామంలోని మద్దతు ప్రకటించారు గ్రామంలోని రహదారులు కాలువలు మౌలిక వసతులు కల్పిస్తానని రక్యల్ శ్రీనివాస్ చెప్పారు మరియు కార్యకర్తలు అందరూ అంజన్న జంగయ్య గౌస్ వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి రాము నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తుంపల్లి గ్రామ ప్రజలారా ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి బోయ రామచంద్రయ్య

తుంపల్లి గ్రామంలో దూసుకెళ్తున్న ఇంటింటి ప్రచారం

కత్తెర గుర్తుకే మన ఓటు






**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంఅఖండ భూమి డిసెంబర్ 6:** పరిధిలో చౌదరిగుడా మండలంలోని తుంపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా తుంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోయ రామచంద్రయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది అనంతరం సర్పంచ్ అభ్యర్థి బోయ రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నీటి సదుపాయాలు రహదారులు విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ మొరుగులు ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొని ప్రచారానికి తమ మద్దతును తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిందని ఆశీర్వదించి గ్రామ అభివృద్ధి తీసుకెళ్తానని గ్రామ పెద్దలు యువకులు , మహిళలు నరసింహారెడ్డి దేపల్లి అంజయ్య బోయ భగవాన్ గట్టుపల్లి రాజు దేపల్లి నరసింహ అల్లం బుచ్చయ్య సత్తిబాబు అల్లం పెంటయ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## చాకలి దాన్ని గుట్ట తండా ప్రజల ఆశీస్సులకై ఆరాటం.లి జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్

తొలిసారి 02 వార్డు మెంబర్ అభ్యర్థి గా పోటీ

గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరు

02 వార్డ్ మెంబర్ పోటీలో యువ నాయకూరాలి .లిజటావత్ మాధవి లక్ష్మణ నాయక్




**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అఖండ భూమి ,డిసెంబర్ 06:** చాకలి దాని గుట్ట తండా ఎన్నో రకాల ప్రజల సేవలు చేసి ప్రజల మధ్య ఉండి ఇప్పుడు అధికారంతో మరోసారి ప్రజల ఆశీస్సులకై ఆరాటపడుతున్నాడు యువ నాయకురాలి మరియు,సేవకురాలి జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చాకలి దాని గుట్ట తండా కు చెందిన జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ .తొలిసారి 02 వార్డు మెంబర్ గా నామినేషన వేసిన చాకలి దాని గుట్ట తండా ఆదరించాలని కోరుతున్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,ఎన్నికలో గౌను గుర్తు రావడం జరిగిందని,ప్రజలంతా గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నారు.గతంలో ఎన్నో సేవలు చేశానని, ఈసారి నాపై అభిమానంతో ఆదరించి ఓటు వేస్తే చాకలి దాని గుట్ట తండా కు గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని సేవలు చేసి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని జటవత్ మాధవి

## సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటి లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటి లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

## వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.





2 / 5

షుగర్ ఉన్న వాళ్ల చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్ల చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

## దేవుని గుట్ట తండలో సర్పంచ్ ఏకగ్రీవం ఖ కవిత కిషన్ నాయక్





మా పల్లెలో గోపాలుడు

ఒకే ఒక్కడు.. అంచనాలకు చిక్కడు..!

అన్నదాత పుత్రుడు.. అందరికీ మిత్రుడు

%ఖ% కవిత కిషన్ నాయక్

ముచ్చట పడ్డ ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి

**మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం అఖండ భూమి డిసెంబర్ 6:** ఏకగ్రీవ స్వయంతో ఏనుకున్నారు దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ ఏకగ్రీవం కావడం, అది అధికార పార్టీకి చెందిన నాయకుడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. జడ్చర్ల మండలంలోనే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా %ఖ% కవిత కిషన్ నాయక్ సర్పంచ్ గా తొలి బోణీ కొట్టడం కాంగ్రెస్ పార్టీకి మంచి బూస్టు లభించింది. దీంతో జడ్చర్ల ఎమ్మెల్యే పిలిపించి అతన్ని సత్కరించారు. అంతేకాదు ఎంతో సంతోషంతో సర్పంచ్ ఏకగ్రీవ చేసినందుకు బహుమతిగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన వెల్లడించడం విశేషం. ఈ విజయంపై %ఖ% కవిత కిషన్ నాయక్ స్పందిస్తూ గ్రామస్తులతో, సహాభ్యర్థులతో ఉన్న అనుబంధం వల్లనే ఈ అవకాశం వచ్చిందని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని పూర్తిస్థాయిలో గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఆయన వెల్లడించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి సమస్య తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మొత్తానికి చిన్న వయసులో సర్పంచ్ గా నిలబడటమే కాకుండా రాజకీయ చతురతతో ఏకగ్రీవం వైపు గ్రామాన్ని నడిపించి ప్రథమ పౌరుడిగా సర్పంచ్ నిలిచిన %ఖ% కవిత కిషన్ నాయక్ దీప్తటి సర్పంచ్ %ఎ%. వెంకటేష్ ప్రతి అడుగు అపూర్వం.. అభినందనీయం.. మరియు అలాగే కొత్తగా ఎన్నికైన ఎనిమిది మంది వార్డ్ మెంబర్లు. ఒకటవ వాడు రామ్ చందర్ నాయక్ రెండవవాడు M లక్ష్మి మూడవ వాడు వెంకటేష్ నాలుగో వార్డ్ పి రవీందర్ 5వ వార్డు పి దేవి ఆరవ వాడు కే శిరీష ఏడవ వాడు కే.బాబు ఎనిమిదో వాడు %ఎ%.చిట్టి మరియు కార్యకర్తలు అందరూ తదితురులు పాల్గొన్నారు